
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
ఎన్.టి.ఆర్ జిల్లా వార్తలు
మంగళవారం 10 డిసెంబరు 2024



ప్రతి ఇల్లూ సూర్య ఘర్ కావాలి

పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై సమీక్షలో కలెక్టర్

ఐదు ఆదర్శ గ్రామాల గుర్తింపు.. వెల్లడి

6లో



ఎంత ఘాటు ప్రేమో..

దుర్గగుడి ఘాట్‌రోడ్డు టోల్, పార్కింగ్‌లో కాంట్రాక్టర్‌కు అధికారుల దాసోహం

- రెండేళ్లకు టెండర్.. ఒక ఏడాదే చెల్లింపులు
- మరో ఏడాది ఉచితంగా నెట్టుకొచ్చే ప్రయత్నాలు
- దేవస్థానానికి కాంట్రాక్టర్ చెల్లించాల్సినది రూ.2.06 కోట్లు
- ఈ చెల్లింపులేమీ లేకుండా 'ఉచిత' అవకాశం
- ఆరు నెలల ఉచితంతో పాటు కార్పొరేషన్ స్థలంలో పార్కింగ్ ఫ్రీ
- స్వయంగా దేవదాయ కమిషనర్‌కు దుర్గగుడి అధికారుల లేఖ
- తాజాగా మరో రెండు నెలలు ఉచితం కావాలట..!



శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం టోల్‌గేట్, పార్కింగ్ వసూలు కాంట్రాక్ట్ సంస్థపై అధికారులు 'ఘాటు'ప్రేమను చూపిస్తున్నారు. దేవస్థానానికి చెల్లించాల్సిన సొమ్మును ముక్కుపిండి వసూలు చేయాల్సిన అధికారులు.. కాంట్రాక్ట్ సంస్థపై ప్రేమను పెంచుకుని 'ఉచిత' వెసులుబాటు కల్పించారు. కాంట్రాక్ట్ నిర్వాహకులు చేసిన ప్రతిపాదనలను పరిశీలించుకోకుండా, వాటిపై పునరాలోచన లేకుండా తలలూపడమే కాదు.. సదరు ప్రతిపాదనలను కమిషనర్ కార్యాలయానికి పంపి ఆమోదముద్ర కూడా వేయిస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : కనకదుర్గానగర్‌లోని పార్కింగ్, ఘాట్‌రోడ్డు టోల్ వసూలు కాంట్రాక్టును దక్కించుకున్న సంస్థపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదంగా మారుతోంది. ఘాట్‌రోడ్డులో ఓం మలుపునకు ముందు, కనకదుర్గానగర్‌లో వాహనాల పార్కింగ్‌ను కాంట్రాక్టుకు ఇస్తుంటారు. దీనికి 2023, మార్చి 15న నోటిఫికేషన్ ఇచ్చారు. 27న ఈ-టెండర్లు, సీల్డు టెండర్లు, బహిరంగ వేలం నిర్వహించారు. నోటిఫికేషన్‌లో మొత్తం 34 షరతులు పెట్టారు. రెండేళ్ల కాలపరిమితికి టెండర్ నిర్వహించారు. సీల్డు టెండర్‌లో నగరానికి చెందిన వీఎల్‌డీ ఏజెన్సీ అధినేత వీవీఎల్ దేవి రూ.కోటీ58లక్షల99వేల999కు టెండరును దక్కించుకున్నారు. దీనికి 18 శాతం జీఎస్టీ కలిపి రూ.కోటీ87లక్షల61వేల998 చెల్లించాలి. ఈ మొత్తం చెల్లించాకే అధికారులు పార్కింగ్ ఫీజు వసూలుకు ఆదేశాలిస్తారు. రెండో సంవత్సరం అప్పటి వరకు చెల్లించిన మొత్తానికి పదిశాతం పెంచి, 18 శాతం జీఎస్టీని కలిపి చెల్లించాలి. రెండో ఏడాది రూ.కోటీ74లక్షల89వేల998, 18 శాతం జీఎస్టీ రూ.31లక్షల48వేల199వేలు కలిపి మొత్తం రూ.2కోట్ల06లక్షల38వేల197 చెల్లించాలి. ఇక్కడే కాంట్రాక్టర్ అతి తెలివి ఉపయోగించారు.

షరతులు ఉల్లంఘించి..

టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసే సమయంలో అందులో పాల్గొనే

మిగతా 6లో..

స్థలంతో పాటు ఆరు నెలలు ఉచితంగా..

పార్కింగ్ కాంట్రాక్టు రెండేళ్ల మొత్తంలో ఒక ఏడాది సొమ్మును దేవస్థానానికి చెల్లించిన కాంట్రాక్టర్ రెండో ఏడాది చెల్లించాల్సిన మొత్తానికి పంగనామాలు పెట్టి, ఉచితంగా కాలం గడిపేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో కాంట్రాక్టర్ వేసిన స్కెచ్‌ను అధికారులు అమలు చేస్తున్నారు. కాంట్రాక్టర్ దేవి రెండో ఏడాది రూ.2కోట్ల06లక్షల38వేల197 చెల్లించాలి. ఈ మొత్తాన్ని చెల్లించమని అధికారులు పలుమార్లు అడిగారు. ఒకసారి నోటీసు జారీ చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. కొద్దినెలల క్రితం కాంట్రాక్టర్ అధికారుల వద్దకు వెళ్లి ఓ ప్రతిపాదన చేశారు. కొండచరియలు విరిగినప్పుడు ఘాట్‌రోడ్డును మూసివేశారని, కనకదుర్గానగర్‌లో అభివృద్ధి పనులు చేపట్టడం వల్ల పార్కింగ్ ప్రదేశం తగ్గిపోయిందని అధికారులకు విన్నవించారు. దీనివల్ల మొదటి ఏడాది బాగా నష్టపోయామని చెప్పుకొచ్చారు. కాబట్టి తనకు ఆరు నెలల ఉచిత అవకాశం ఇప్పించాలని విన్నవించుకున్నారు. ఈ విషయాన్ని అధికారులు ఆగమేఘాలపై దేవదాయ శాఖ కమిషనర్‌కు లేఖ రూపంలో తెలియజేశారు. వివిధ కారణాల రీత్యా ఘాట్‌రోడ్డును నాలుగు నెలలు మూసివేశామని, కాబట్టి కాంట్రాక్టర్‌కు ఆరు నెలలు ఉచితం ఇవ్వాలని ప్రతిపాదన పంపారు. ఇందుకు అధికారులే ఆమోదముద్ర వేయించారు. గత జూన్ ఒకటో తేదీ నుంచి నవంబరు 30 వరకు దేవస్థానానికి రూపాయి చెల్లించకుండా పార్కింగ్‌ను నిర్వహించుకోవచ్చని దుర్గగుడి అధికారులు సెప్టెంబరు 9న ఉత్తర్వులు ఇచ్చారు. కనకదుర్గానగర్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నందున సీతమ్మవారి పాదాల వద్ద ఉన్న వీఎంసీకి చెందిన ఖాళీ స్థలాన్ని కాంట్రాక్టర్‌కు అప్పగించారు. ఇక్కడ పార్కింగ్‌ను నిర్వహించుకునేలా వీఎంసీ అధికారులతో దుర్గగుడి అధికారులే మాట్లాడటం గమనార్హం. సరిగ్గా ఆరు నెలల ఉచిత గడువు ముగుస్తుందన్న సమయానికి కాంట్రాక్టర్ మరో ప్రతిపాదనను అధికారుల ముందు ఉంచారు. తనకు మరో రెండు నెలల ఉచిత గడువు కావాలని కోరారు. అప్పటికే ఆరు నెలలు ఉచితంగా ఇచ్చిన విషయం బయటపడటంతో రెండు నెలలు పొడిగించడానికి అధికారులు తటపటాయిస్తున్నారు. ఇక కాంట్రాక్టర్ కోర్టు మెట్లెక్కి.. గడువు ముగిసినా పార్కింగ్‌పై కాసులను వెనుకేసుకుంటున్నారు. అయినా దేవస్థానం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కోర్టులో దీనిపై కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు.

సాగర్ కమిటీ చైర్మన్ పీఠంపై ఉత్కంఠ

- జిల్లాలోనే అత్యధిక కమిటీలు, డీసీలు
- చైర్మన్ పదవిపై కన్నేత్తి చూడని జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేలు
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న సీనియర్లు

89 మంది మహిళల మిస్సింగ్ కేసులు నెల రోజుల్లో పరిష్కారం

- సీపీ రాజశేఖరబాబు

8లో

శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానము,
శ్రీశైలం - 518101, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ స్వల్పకాలిక టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.ఇ1/3389/2024 తేది:08.12.2024

ఒక సంవత్సరపు కాలపరిమితితో అనగా తేది:01.01.2025 నుండి 31.12.2025 వరకు దేవస్థానమునకు అవసరమైన వివిధ రకములైన ఫోటో ఫ్రేములు తయారుచేసి సరఫరా చేయుటకు ఇ-టెండర్లు కోరబడుతున్నవి. సంబంధిత టెండరు షెడ్యూళ్ళను తేది:10.12.2024, ఉదయం గం॥ 11-00 నుండి 18.12.2024 మధ్యాహ్నం గం॥ 2.00 వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్లను తేది. 18-12-2024 సాయంకాలం 4.00 గం॥ వరకు సమర్పించవచ్చును.

ఇతర వివరముల కొరకు వెబ్‌సైట్ www.apeprocurement.gov.in నందు సందర్శించగలరు.

శ్రీ స్వామిఅమ్మ వార్ల సేవలో.. సం/- ఎమ్.శ్రీనివాసరావు M.A., M.Ed., కార్యనిర్వహణాధికారి.



● సంప్రదాయ కట్టు.. అదిరేట్టు..



నగరంలోని సిద్దార్థ మహిళా కళాశాలలో ఫెట్-2024 కార్యక్రమం సోమవారం సందడిగా జరిగింది. పలు పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మోడరన్ దుస్తులతో పాటు సంప్రదాయ కట్టూ బొట్టుతో ర్యాంప్‌వాక్ చేసి ఆకట్టుకున్నారు.

8లో



గోల్డ్ డాన్

- వన్‌టౌన్‌లో గోల్డ్ మాఫియా డాన్
- ఇతర ప్రాంతాల నుంచి దొంగ బంగారం
- వైసీపీ హయాంలో జోరుగా వ్యాపారం
- ఓ మాజీమంత్రి అండదండలతోనే..
- తక్కువకు గోల్డ్ బిస్కెట్లు ఇస్తానని మాయ
- క్రైం పోలీసులను ఆశ్రయించిన బాధితులు

అర్ధరాత్రి అక్రమాలు



వరదలకు జారిపడిన జక్కంపూడి కొండచరియలు స్వాహా

- వైసీపీ హయాంలోని అక్రమార్కులే సూత్రధారులు
- అర్ధరాత్రి రహస్యంగా తరలింపు
- రియల్ వెంచర్లకు విక్రయం
- అడ్డుకున్న షాబాద గ్రామస్తులు
- రెవెన్యూ తనిఖీలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : బుడమేరు వరదల కారణంగా విరిగిపడిన జక్కంపూడి కొండచరియలను కూడా అక్రమార్కులు వదలట్లేదు. అనుమతులు లేకున్నా రాత్రికిరాత్రే గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. కిందటి వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎవరైతే అక్రమంగా గ్రావెల్ దందా సాగించారో వారే ఈ తంతు నిర్వహించారు. ఓపక్క క్వారీలపై ఆడిట్ పూర్తయ్యే వరకు అనుమతులు ఇవ్వొద్దని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుండగా, మరోపక్క అధికారికంగా అనుమతులు లేవని తెలిసి కూడా గ్రావెల్ మాఫియా బరి తెగిస్తోంది.

అక్రమార్కులకు కలిసొచ్చిన వరదలు

ఇటీవల బుడమేరుకు భారీగా వరద వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో షాబాద పరిధిలో ఉండే జక్కంపూడి కొండ సర్వే నెంబర్ 88 ప్రాంతం ముంపునకు గురైంది. టిడ్కో ఇళ్ల కోసం కొండను తొలచటం వల్ల నాని పోయి ఉన్న కొండ కొంతమేర విరిగి పడింది. కొన్ని లక్షల క్యూబిక్ మీటర్ల గ్రావెల్ కలిగిన కొండ విరిగి కిందకు జారింది. రూ.లక్షలు ఖర్చుపెట్టి బ్లాస్టింగ్‌లు చేయకుండానే గ్రావెల్ కిందకు జారటంతో అక్రమార్కుల కన్ను దీనిపై పడింది. ఈ గ్రావెల్‌ను తన్నుకుపోవటానికి స్కెచ్ వేశారు. ఈ మట్టిని మూడో కంటికి తెలియకుండా తవ్వుకోవటానికి పథకం వేశారు. ప్రభుత్వ శాఖలు పనిచేయని సెలవు రోజుల్లో,

మిగతా 6లో..

ముగ్గురూ ముగ్గురే..

టాస్క్‌ఫోర్స్‌లో కానిస్టేబుళ్ల త్రయం

పేకాట శిబిరాలపై దాడులు

నిర్వాహకులతో తెరవెనుక ఒప్పందాలు

ఆరోపణలు వచ్చిన ముగ్గురి బదిలీ

అంతర్గత విచారణకు ఆదేశాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : సిటీ టాస్క్‌ఫోర్స్ (సీటీఎఫ్).. ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్‌లో అత్యంత కీలకమైన విభాగం. ఇందులో ఉన్న అధికారులు, సిబ్బంది పోలీసు కమిషనర్ ఆధీనంలో ఉంటారు. ఈ విభాగంలో విధులు నిర్వర్తించే ముగ్గురు కానిస్టేబుళ్లపై సీపీ రాజశేఖరబాబు వేటు వేశారు. వారిని టాస్క్‌ఫోర్స్ నుంచి వివిధ విభాగాలకు బదిలీ చేశారు. అశోక్‌క్రాంతి, రామకృష్ణ, మొజాహిద్‌లను టాస్క్‌ఫోర్స్ నుంచి మార్పు చేశారు. అశోక్ క్రాంతిని ట్రాఫిక్ విభాగానికి, రామకృష్ణను మహిళా పోలీస్‌స్టేషన్‌కు, మొజాహిద్‌ను సీసీఎస్‌కు బదిలీ చేశారు. ఈ ముగ్గురి పనితీరుపై పలు ఫిర్యాదులు అందడం, ఆరోపణలు రావడమే ఇందుకు కారణం.

అసలేం జరిగిందంటే..

టాస్క్‌ఫోర్స్‌లో ఈ ముగ్గురు నాలుగున్నరేళ్లకు పైబడి పనిచేస్తున్నారు. వీరు కేవలం పేకాట పైనే సమాచారం సేకరిస్తుంటారు. జిల్లాలో ఎక్కడ పేకాట శిబిరాలు నిర్వహించినా ఈ ముగ్గురికే సమాచారం వస్తుంది. ఇటీవల వీరితో పాటు మరికొంతమంది కలిసి రెండుచోట్ల పేకాట శిబిరాలపై దాడులు చేశారు. ఈ సమయంలో వీరు వ్యవహరించిన తీరుపై అనేక అభియోగాలు వచ్చాయి.

● కొద్దిరోజుల క్రితం జి.కొండూరులోని పొలాల్లో కొంతమంది పేకాడుతున్నట్టు సమాచారం అందింది. రాత్రిపూట జరిగే ఈ పేకాట శిబిరంపై దాడి చేయడానికి ఎస్‌ఐ శివరాంబాబుతో కలిసి ఈ ముగ్గురు కానిస్టేబుళ్లు వెళ్లారు. ఈ టీమ్ అక్కడికి వెళ్లే సమయానికి పేకాట ముగిసిపోయింది. డబ్బు పోగొట్టుకున్న వారు నీరసంగా బయటకు వచ్చారు. డబ్బు సంపాదించిన వారు హుషారుగా బైకులెక్కారు. ఈ టీమ్ శిబిరం వద్దకు వెళ్తుండగా, మార్గంమధ్యలో కొంతమంది కనిపించారు. మొత్తం 13 మందిని అదుపులోకి తీసుకుని రూ.1.52 లక్షలు సీజ్ చేసినట్టు చూపించారు. వాళ్లందరినీ పేకాడుతుండగా పట్టుకున్నట్టు చూపించారు. దాడిచేసిన టీమ్‌లో జి.కొండూరు ఎస్‌ఐ కె.సతీష్‌కుమార్ కూడా ఉన్నారు. ఈ నిందితులను స్టేషన్‌లో అప్పగించారు. వాస్తవానికి ఈ 13 మందిని మార్గంమధ్యలో అరెస్టు చేశారు. ఈ శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకుడి గురించి మాత్రం ఆరా తీయలేదు. ఒక నిందితుడ్ని పట్టుకున్న అశోక్‌క్రాంతి అతడి ఫోన్‌ను పరిశీలించి నిర్వాహకుడి గురించి తెలుసుకున్నాడు. ఆ తర్వాత నిర్వాహకుడి పేరు నిందితుల జాబితాలో లేదు. అతడు ఎవరో తమకు తెలియదన్నట్టు వ్యవహరించారు. దీనివెనుక నిర్వాహకుడితో లోపాయికారి ఒప్పందాలు జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. రాత్రి 11 గంటలకు మొదలైన ఈ టాస్క్ తెల్లవారుజామున 4 గంటల వరకు సాగడంతో పోలీసు వర్గాల్లో అనుమానాలు వ్యక్తమయ్యాయి. పేకాట శిబిరంపై దాడి చేసి, నిందితులను సంబంధిత స్టేషన్‌లో అప్పగించడానికి ఇంత సమయం పడుతుందా.. అనే ప్రశ్న వచ్చింది. ఈ లోపాయికారి వ్యవహారంలో అశోక్‌క్రాంతి క్రియాశీలకంగా వ్యవహరిస్తే, దానికి రామకృష్ణ, మొజాహిద్‌లు భాగస్వాములుగా వ్యవహరించారనేది ప్రధాన ఆరోపణ.

● నందిగామ మండలం రామిరెడ్డిపల్లి వద్ద భారీగా

మిగతా 6లో..

బహిరంగ ప్రకటన

ICICI బ్యాంక్

సమోదిత కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ టవర్, చాక్లి సర్కిల్ దగ్గర, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో డిసెంబర్ 20, 2024న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌ను లాగిన్ అవ్వండి. ఒకవేళ రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అద్దంకి	
758405000858	చింతల వెహోమియా
శాఖ పేరు: అమలాపురం	
735905000461	పెంకి సూర్యప్రసాద్
శాఖ పేరు: బాపులపాడు- హనుమాన్ జంక్షన్	
412805003131	తంగెళ్లపల్లి సిరి చైతన్య
శాఖ పేరు: చిలకలూరిపేట	
280505008473	కె రాజేష్
280505006272	పాలపర్తి జాన్ బాబు
280505007928	జంగా ఏడుకొండలు
280505007502	షేక్ నసురుద్దీన్
280505005173	షేక్ నసురుద్దీన్
280505007929	దండటి జస్వంత్ సాయి
280505007911	తెల్ల వాణి ప్రసన్న
280505007927	తెల్ల వాణి ప్రసన్న
280505007960	మిన్నెకంటి లక్ష్మి
280505007986	మిన్నెకంటి లక్ష్మి
280505008556	శుక్కూరి పార్వతి
280505008477	తిరుక్కోవల్లూరి శశాంక్
280505008033	షేక్ కరీముల్లా
280505008042	తంటటి యోగేంద్ర బాబు
280505008074	పొట్లూరి అఖిల
280505008577	సుంకర సురేష్
శాఖ పేరు: చింతలపూడి	
285105000777	చింగయ్య ఉన్నావ
శాఖ పేరు: కడప	
067405012284	ఎరుకల సరస్వతి
067405014002	సింగమల పల్లవి
067405013794	షేక్ బాషా అశావుల్లా ఖాన్
067405013810	వలుగుర్తి నారాయణమ్మ
067405013822	కాళ్ల మణికంఠ
శాఖ పేరు: దెందులూరు- గాజులదిన్నె	
424905001011	ఇందల మీనాక్షి
424905001101	ఇందల మీనాక్షి
శాఖ పేరు: గొల్లపూడి, ఆంధ్రప్రదేశ్	
363005004396	వేమిరెడ్డి చంద్ర
363005004448	కొల్లూరు శ్రీలక్ష్మి
శాఖ పేరు: గుడివాడ	
061105007009	దీప్తి సుధ కొమరపల్లి
061105006726	మాలతి నాగులపల్లి
061105006998	మాగులటి హైమావతి
061105007010	గానుగుల పాండు రంగారావు
శాఖ పేరు: గుంటూరు-కొత్తపేట	
664905602381	పి రవి
664905602408	ప్రత్తిపాటి సురేంద్ర బాబు
664905602390	గురిందపల్లి ఇంద్ర నీల్
శాఖ పేరు: గుంటూరు- పట్నాంబజార్	
058905008415	షేక్ అబ్దుల్ రెహమాన్
058905009569	అదపాల శివ నాగేశ్వరరావు
శాఖ పేరు: జగ్గయ్యపేట	
179705006292	తమ్మల రవీందర్
179705006230	భూక్య నాగరాజు నాయక్
179705006261	పాము ప్రభాకరరావు
179705006306	ముత్తినేని వీరయ్య
శాఖ పేరు: కంభంపాడు	
307605000516	జల్లేపల్లి సురేష్
307605000518	కోట నరేష్
307605000528	అప్పికట్ల స్వరూపరాణి
307605000594	నీలపాల రాధ
శాఖ పేరు: కందుకూరు	
069705020829	మద్దినేని మహేష్ బాబు
069705018644	ముద్ద పద్మజ
069705021254	ముద్ద పద్మజ
069705021420	ముద్ద పద్మజ
069705018790	గుత్తికుంటి యోగేశ్వరరావు
069705022471	తుప్పా మల్లికార్జున
069705021479	సురేష్ బాబు గౌడపేరు
069705022453	సురేష్ బాబు గౌడపేరు
069705020999	యనమల స్వప్న
069705021882	అమర వెంకట సుబ్బారావు
069705021991	యనమల స్వప్న
069705022523	వరదమూరి బాలగోపాల్
శాఖ పేరు: కనిగిరి	
069805011112	మీరా రామయ్య
069805012277	తుర్ల బాల కోటేశ్వరరావు
069805017488	నంబూరి ఏసు
069805015122	షరత్ ఖాన్
069805015768	నాగూర్ వలి షేక్
069805017463	బాతుల వెంకట నరసయ్య
069805017652	సయ్యద్ ఖాదర్ భాష
069805018208	యెండ్లూరి విజయ రాణి
శాఖ పేరు: కావలి	
069305005185	గంగిపట్నం రవికుమార్
069305009205	చేకల పోలయ్య
069305013329	తాటిపర్తి టీటీవీ కుమార్
శాఖ పేరు: కోవూరు	
377905002773	పొలకిర్తి కోటేశ్వరరావు
377905002778	గిల్లా ఏడుకొండలు
377905002930	తలారి రాధమ్మ
శాఖ పేరు: లేముల్లపాడు	
285005000416	వడుబ్బల శ్రీనివాసరావు
శాఖ పేరు: మాచర్ల-ఆంధ్రప్రదేశ్	
377005004068	పంగ నాగరాజు
377005004004	ఏడుకొండలు దూదల
శాఖ పేరు: మచిలీపట్నం	
130905001571	సాంబశివరావు తలారి
130905002066	పల్లికొండ చార్లెస్ ప్రసన్న కుమార్
శాఖ పేరు: మదనపల్లె	
067305036048	కిరణ్ కుమార్ మునిరాజు
067305035970	టి రవ లక్ష్మి
శాఖ పేరు: మార్కాపూర్	
395105002042	షేక్ మస్తాన్ వలి
395105002819	షేక్ మస్తాన్ వలి
395105003133	షేక్ మస్తాన్ వలి
395105003865	బి రఘు నాద రెడ్డి
395105002435	కొండేటి వినోద్ కుమార్
395105003868	పెంచికల కాశయ్య
శాఖ పేరు: నందలూరు	
177505000640	తుమ్మల శ్రీధర్ కుమార్ గౌడ్
177505000541	సయ్యద్ జమీర్
177505000548	పగిడి కాలువ శివ రామమోహన్
177505000693	గుండికోట గంగా దేవి
శాఖ పేరు: నరసన్నపేట	
751905000474	ముఖారి పాండు రంగారావు
751905000840	మునవల ముకేల
751905000873	వరదు నవీన్ కుమార్
శాఖ పేరు: నరసరావుపేట	
067905019112	దొంతిరెడ్డి అంజిరెడ్డి
067905022562	చనుమోలు సుధారాణి
067905022552	గన్నెపూడి ఆనందరావు
శాఖ పేరు: నెల్లూరు	
631005022122	బి రఘునాద రెడ్డి
631005021583	బి రఘు నాద రెడ్డి
631005022782	బి రఘు నాద రెడ్డి
631005020811	యాకోబ్ సుధీర్
631005022662	నోటి సత్యనారాయణ రెడ్డి
631005022690	చదలవాడ శ్రీహరి
శాఖ పేరు: నూజివీడు	
198205005516	తుళ్లబిల్లి రఘువీర్ ప్రకాష్ శ్రీవాత్సవ
శాఖ పేరు: ఒంగోలు	
131305008931	రఘునాథ్ బాబు బయ్యవరపు
131305009031	రఘునాథ్ బాబు బయ్యవరపు
131305009075	పొనుగోటి హరికృష్ణ
131305009111	దరణాసి అనంత లక్ష్మి
శాఖ పేరు: పలాస	
069905010928	గొల్లంగి నరసింహులు
069905010927	గొల్లంగి నరసింహులు
069905009720	బైనపల్లి భారతమ్మ
069905011033	సోరా మీనాక్షి
069905010924	మురిపాల మురిపాల భానుమతి
069905011530	గుంటు చిరంజీవి
069905011534	బైనపల్లి దొర్యు
శాఖ పేరు: పార్వతీపురం	
070105015908	పైలపల్లి సమ్యూల్‌సన్
070105016008	జగన పవన్‌కుమార్
070105014187	మోదరం పురోహిత్
070105016088	బడే త్రినాథ
070105016135	యలగాడ జయప్రకాష్
070105016686	రాయల విష్ణుయ్య
శాఖ పేరు: పిడత పోలూరు	
285805000698	నెల్లూరు వెంకటేశ్వర్లు
285805000845	మొచర్ల శ్రీనివాసులు
285805000847	దాసరి ప్రభాకర్
285805000848	దాసరి ప్రభాకర్
285805000854	ఓ లక్ష్మి
శాఖ పేరు: పోరంకి	
236805002028	అరవపల్లి సతీష్ కుమార్
శాఖ పేరు: ప్రొద్దుటూరు	
067505013040	ముద్రావిగల్ల రాజా
067505012788	సయ్యద్ షయాజ్
067505012789	సయ్యద్ మహనాజ్
శాఖ పేరు: రైల్వే కోడూరు	
430605002744	హేమంత్ కుమార్ రెడ్డి మలిశెట్టి
శాఖ పేరు: రాజాం	
378005003417	అక్కపోలు సుధాకర్
378005003381	ఉయ్యూరు గణపతిరావు
378005003640	శానపు వైకుంఠ రావు
378005003685	యండమూరి సంతోష్
శాఖ పేరు: రాజంపేట	
067605003931	మెన్నూరు శ్రీనివాస బాబు
067605003980	మెన్నూరు శ్రీనివాస బాబు
067605004473	మెన్నూరు శ్రీనివాస బాబు
067605007712	రమేష్ బాబు బండి
067605011155	తోపుగుంట గౌరి
067605010711	సయ్యద్ మహమ్మద్
067605010717	సయ్యద్ మహమ్మద్
067605010746	సయ్యద్ మహమ్మద్
067605011202	నీరుగట్టు హరి
067605011215	గాలి వెంకటయ్య
శాఖ పేరు: రాయచోటి	
395705004135	వేంపల్లి దీన
395705004140	రేపన రాజేష్
శాఖ పేరు: సత్తెనపల్లి	
285305000582	బోగ్గరపు నాగరాజు
285305000642	బోగ్గరపు నాగరాజు
285305000605	బోగ్గరపు నాగరాజు
శాఖ పేరు: శ్రీకాకుళం	
070005003621	ఎల్ల రామదాసు
శాఖ పేరు: తణుకు	
044005009140	భరత్ కుమార్ రామిశెట్టి
శాఖ పేరు: తెనాలి	
253105005860	మల్లికార్జున పెమ్మసాని
253105005776	మల్లికార్జున పెమ్మసాని
253105006630	రావూరి ప్రియాంక
253105006096	తలకల ఆనంద్ బాబు
253105005119	చింతల శ్యామ్ సుందర బాబు
253105006422	ఘట్టమనేని నాగశిరోమణి
253105006423	ఘట్టమనేని నాగశిరోమణి
253105005824	విస్సా శ్రీ లక్ష్మి
253105006618	మల్లోల మధు బాబు
శాఖ పేరు: తుళ్లూరు, ఆంధ్రప్రదేశ్	
362605000587	అఖిల్ కుమార్ గోనూరు
362605000692	లాలాడి శివపార్వతి
శాఖ పేరు: తిరుపూరు	
395905002066	నోముల రఘు
శాఖ పేరు: విజయవాడ భారతీ నగర్	
665205602894	కోటంరాజు శివశంకర్ ప్రసాద్
శాఖ పేరు: విజయవాడ ఏలూరు రోడ్డు	
180305002443	లక్ష్మీ నాథ్ కనమద్దపూడి
శాఖ పేరు: విజయవాడ వన్ టౌన్	
030305006073	షేక్ షమీన్
శాఖ పేరు: ఆబిడ్స్	
032705007236	నజియా షాహ్నాజ్
శాఖ పేరు: బల్లార్‌పూర్	
186405002717	నాటు శ్రీకాంత్
శాఖ పేరు: చండూర్	
220105000470	బోన మహేందర్
శాఖ పేరు: చెన్నై కుదంబక్కం	
057705002683	శ్రీ లక్ష్మీ ప్రసాద్ కలపటపు
శాఖ పేరు: గద్వాల్	
092005010640	జంగం వారి గంగమ్మ
092005015619	ఎల్ లక్ష్మి
శాఖ పేరు: గోదావరిఖని	
068205008920	దాసరి దీప్తి
శాఖ పేరు: హాసన్‌పర్తి	
785505000968	బొడ్డి తరుణ్ కుమార్ రెడ్డి
785505001039	బొడ్డి తరుణ్ కుమార్ రెడ్డి
శాఖ పేరు: హుజూర్‌నగర్	
431405002727	పేరంచు సిద్దయ్య
431405003916	షేక్ మస్తాన్
431405004391	నక్క అచ్చమ్మ
శాఖ పేరు: హైదరాబాద్-శివం రోడ్డు	
236205001559	నరేంద్ర పి
శాఖ పేరు: హైదరాబాద్-అమీర్ పేట	
111305004628	పెద్దాపి కిషోర్
శాఖ పేరు: జనగాం	
070305013366	బానోత్ ప్రవీణకుమార్
070305017266	తేజావత్ శ్రీనివాస్
070305017309	సాద్దు రామారావు
శాఖ పేరు: మహబూబ్ నగర్	
068905020646	మేడిపల్లి రవి కుమార్
శాఖ పేరు: మేడ్చల్	
279805001960	యర్రంశెట్టి లక్ష్మీత్ కుమార్
శాఖ పేరు: పెద్దేముల్	
248405000492	షేక్ రేష్మా అఫీజ్
శాఖ పేరు: పెద్దపల్లి	
068305021273	తువ్వా గోపీ కృష్ణ
శాఖ పేరు: రంగియా	
325205000514	అజీజుల్ ఇస్లాం
శాఖ పేరు: సంగారెడ్డి	
131205008991	బిజ్జని శ్రీకాంత్
శాఖ పేరు: షాద్‌నగర్	
379905005054	వడ్డే ఎల్లయ్య
శాఖ పేరు: సిద్దిపేట	
069105022037	సాంబరి శివ ప్రసాద్
069105012640	ల్యాగల యిలేందర్ రెడ్డి
069105019907	గుర్రం రాజి రెడ్డి
069105020506	గుర్రం రాజి రెడ్డి
069105020521	నర్సింగారి నరేష్
069105021999	నర్సింగారి నరేష్
069105020731	భండబాల నర్సిములు
069105021578	పొన్నాల వేణుగోపాల్ రెడ్డి
069105021615	తమ్మన్నపల్లి అన్నపూర్ణ
069105021663	గ్యారా లక్ష్మి
069105022591	మహ్మద్ షాదుల్లా
శాఖ పేరు: సూర్యాపేట	
280705008894	నీలాల సతీష్
శాఖ పేరు: తాండూరు	
379805008278	సుల్తాని షాభట్
శాఖ పేరు: ఉత్నూరు	
222405000822	జి జ్యోతి
శాఖ పేరు: వికారాబాద్	
395805003231	కొమ్ము ఐశ్వర్య
శాఖ పేరు: వరంగల్-Ku క్రాస్ రోడ్స్	
488805000016	సదువల అనిత

తేది : 10.12.2024
ప్రదేశం: బాపట్ల, గుంటూరు, పల్నాడు, కృష్ణా, ఎన్‌టిఆర్, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, ఏలూరు, పార్వతీపురం మన్యం, అన్నమయ్య, వై.ఎస్.ఆర్., హైదరాబాద్, కరీంనగర్, జగిత్యాల, గద్వాల్, రామగుండం, హుజూర్‌నగర్, నెల్లూరు, వరంగల్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, మాచెర్ల, విజయవాడ, మెదక్, సిద్దిపేట్, నల్గొండ, తాండూరు (ఆర్.ఆర్.జిల్లా)

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

ప్రతి ఇల్లూ సూర్య ఘర్ కావాలి

పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై సమీక్షలో కలెక్టర్ లక్ష్మీశ



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

కృష్ణలంక, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన (సౌర విద్యుత్) పథకం అమలుతో జిల్లాలోని ప్రతి ఇల్లూ సూర్య ఘర్ కావాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఆర్థిక చేయూతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కీలకమైన ఈ పథకం ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై జిల్లాస్థాయి కమిటీ (డీఎల్‌సీ) సమావేశం జరిగింది. ఇందులో ఏపీసీపీడీసీఎల్, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో పాటు వివిధ ఏజెన్సీల ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరి 13న ప్రధాని ప్రారంభించిన పీఎం సూర్యఘర్ ద్వారా ఇంటి పైకప్పుపై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. వికసిత్ భారత్ 2047, స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాల సాధనకు పునరుత్పాదక ఇంధన వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ప్రధానమన్నారు. ఈ నేపథ్యంలో పీఎం సూర్యఘర్ రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయాలని సూచించారు. రూ.2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ.78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఈనెల 14 నుంచి 20 వరకు జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల నేపథ్యంలో సూర్యఘర్‌పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

ఐదు ఆదర్శ సౌర గ్రామాల గుర్తింపు

జిల్లాలో బూదవాడ (జగ్గయ్యపేట), వెల్వడం (మైలవరం), పరిటాల (కంచికచర్ల), కంభంపాడు (ఎ.కొండూరు), షేర్ మహ్మద్ పేట (జగ్గయ్యపేట) గ్రామాలను ఆదర్శ సౌర గ్రామాలుగా గుర్తించారు. దేశంలో సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఐదు వేలకు పైబడి జనాభా ఉన్న గ్రామాలను గుర్తించి, ఆదర్శ సౌర గ్రామాల కాంపొనెంట్‌ను అమలు చేస్తున్నారు. ఈ గ్రామాల్లో పునరుత్పాదక ఇంధన వినియోగంలో పోటీతత్వాన్ని పెంచి, త్వరితగతిన 100 శాతం లక్ష్యాన్ని చేరుకొన్న గ్రామాలకు రూ.కోటి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుంది. విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీ మోహన్, నోడల్ అధికారి ఎం.భాస్కర్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాస రావు, డీపీఓ పి.లావణ్య కుమారి, ఎన్ఆర్ఈడీసీఏపీ కో ఆర్డినేటర్ మురళి పాల్గొన్నారు.

జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఖాళీల భర్తీ

ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి

కృష్ణలంక, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వన్ స్టాప్ సెంటర్ నందు ఖాళీగా ఉన్న సెంటర్ అడ్మినిస్ట్రేషన్ పోస్టు, సోషల్ కౌన్సిలర్ పోస్టులను భర్తీ చేసేందుకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి జి.ఉమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పై పోస్టులను కాంట్రాక్టు లేదా అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండి 42 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన స్థానిక మహిళా అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూసీ వర్గాలకు చెందిన మహిళలకు ఐదు సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల గరిష్ఠ వయస్సు సడలింపు ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మంగళవారం నుంచి 18వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ ఏర్పాటుకు చర్యలు

- జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ కేసుల పరిశీలన, విచారణ నిమిత్తం
- ఐదుగురు సభ్యులు గల కమిటీ పరిమితి రెండేళ్లు
- కమిటీ సభ్యుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ లీగల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అత్యాచార కేసుల పరిశీలన, విచారణ చర్యల నిమిత్తం జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకొంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కమిటీలో షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగలకు చెందిన ఐదుగురిని సభ్యులుగా నియమించనున్నట్లు పేర్కొన్నారు. కమిటీ సభ్యుల కాలపరిమితి రెండు సంవత్సరాలు మాత్రమే ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలు జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫీసర్ వారి కార్యాలయం, సాంఘిక సంక్షేమ శాఖ, మారుతీ నగర్, పంటకాలువ రోడ్డు, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ నందు తీసుకోవాలని సూచించారు. పూర్తిచేసిన దరఖాస్తులను తగిన ధృవపత్రాలతో ఈ నెల 14వ తేదీ లోగా పైన తెలిపిన కార్యాలయంలో అందజేయాలని కోరారు. వివరాలకు 70756 24856కు ఫోన్ నంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

'పీఎం పోషణ'కు రూ.1.63 కోట్లు విడుదల

పార్లమెంట్‌లో ఎంపీల ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి సమాధానం

వన్‌టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గత అయిదు సంవత్సరాల్లో ప్రధాన మంత్రి పోషణ పథకం కింద రాష్ట్రానికి రూ.1.63 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి చెప్పారు. పార్లమెంటులో ఎంపీలు కేశినేని శివనాథ్, బి.కె.పార్థసారథి, దగ్గుమళ్ల ప్రసాదరావు వేసిన ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు బదులిచ్చింది. గత అయిదు సంవత్సరాల్లో ప్రధాన మంత్రి పోషణ శక్తి నిర్మాణ పథకం కింద మొత్తంగా రూ.1.63 కోట్లు విడుదల చేసినట్లు జయంత్ చౌదరి వెల్లడించారు. 2023-2024కు రూ.25,342.88 మంజూరైనట్లు పేర్కొన్నారు. కాగా, ఈ పథకం కింద రాష్ట్రంలో మొత్తం 2,24,751 పాఠశాలలు నమోదు అయ్యాయని, 2023-2024లో 44,150 పాఠశాలలు నమోదైనట్లు తెలిపారు. హిందూపురం నియోజకవర్గంలో 2,098, చిత్తూరు నియోజకవర్గంలో 2,514 పాఠశాలలు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులకు ప్రభుత్వ అనుబంధ ప్రీ ప్రైమరీ విద్యార్థులకు పాఠశాలల పనిదినాలలో భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. గత అయిదేళ్లలో ఈ పథకం కింద 1,55,90,312 మంది విద్యార్థులు లబ్ధి పొందారని చెప్పారు. 2023-2024లో 520 పర్యాయాలు సామాజిక తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు.

ఎంత 'ఘాటు'ప్రేమో..

(5వ పేజీ తరువాయి)

గుత్తేదారులకు దేవస్థానం కొన్ని షరతులు విధిస్తుంది. దేవస్థానంలోని అన్ని విభాగాల్లో టెండర్లు ఆహ్వానించేటప్పుడు ఈ ప్రక్రియ ఉంటుంది. ఆ విధంగా పార్కింగ్‌కు సంబంధించిన టెండర్లలో పాల్గొనే గుత్తేదారులకు 34 షరతులు విధించారు. ఇందులో 13వ షరతు చాలా కీలకమైంది. లైసెన్స్ కాలంలో ప్రకృతి వైపరీత్యాలు, సమ్మెలు, బంద్‌లు వంటి కారణాల వల్ల ఘాట్‌రోడ్డును మూసివేస్తే వాటితో దేవస్థానానికి ఎలాంటి సంబంధం ఉండదని ప్రస్తావించారు. దీనికి కాంట్రాక్టర్ బాధ్యత వహించి, ఆ మొత్తాన్ని చెల్లించాలని స్పష్టంగా పేర్కొన్నారు. దీనిప్రకారం కాంట్రాక్టర్ మొత్తం సొమ్మును చెల్లించాలి. ఈ షరతు ప్రకారం కాంట్రాక్టర్‌కు ఉచితంగా పార్కింగ్‌ను నిర్వహించుకునే అవకాశం ఇవ్వడం ద్వారా అధికారులు రూపొందించుకున్న నిబంధనలను వాళ్లే ఉల్లంఘించారు. నిబంధనల ప్రకారం ఘాట్‌రోడ్డుపైకి కార్లు, ద్విచక్రవాహనాలు, మినీ టూరిస్టు బస్సులనే అనుమతించి టోల్ వసూలు చేయాలి. ఆటోలకు ప్రవేశాన్ని నిషేధించారు. అయినా కాంట్రాక్టర్ సంస్థ ఆటోలను ఘాట్‌రోడ్డులోకి అనుమతించి టోల్ వసూలు చేస్తున్నా అధికారులకు కనీసం కనిపించట్లేదు.

గుడివాడ నియోజకవర్గంలో బుడమేరు గట్టు పటిష్టం చేసేందుకు చేపట్టిన పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది. ఇటీవల వచ్చిన వరదలకు గట్టుకుంగిపోయింది. విద్యుత్ స్తంభాలు సైతం పక్కకు ఒరిగిపోయాయి. భారీ వర్షాలు, వరదలు వస్తే గట్టు తెగిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



జారిపోయిన బుడమేరు గట్టు

బుడమేరు గట్టుకు ప్రమాదం!

వైసీపీ పాలనలో రూ.30 లక్షలతో పటిష్టత పనులు

- నిర్లక్ష్యంగా పనులు నిర్వహించిన కాంట్రాక్టర్!
- జారిపోతున్న మట్టి.. ఒరిగిపోతున్న స్తంభాలు
- ఆందోళనలో రైతులు



అరిపిరాల సప్టా పక్కన బుడమేరు గట్టు దుస్థితి

ఆంధ్రజ్యోతి-గుడివాడ: గత వైసీపీ ప్రభుత్వంలో బుడమేరు గట్టు పటిష్టతకు 2022-2023 సంవత్సరంలో రూ.30 లక్షలతో పనులు చేపట్టారు. మాజీ మంత్రి కొడాలి నాని ముఖ్య అనుచరుడు పాలడుగు రాంప్రసాద్‌కు అత్యంత సన్నిహితుడైన వ్యక్తికి ఈ పనుల కాంట్రాక్టును అప్పగించారు. అప్పట్లో గట్టు పటిష్టతలో నాణ్యత లోపించిందని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని టీడీపీ నేత, వెంకట రాఘవపురం సర్పంచ్ కాకరాల సురేష్ ఫిర్యాదు చేశారు. అప్పటి టీడీపీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు సైతం డ్రైనేజీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండాపోయింది. ఆనాడు మాజీ మంత్రి కొడాలి నాని చెప్పిందే వేదంగా అధికారులు నడుచుకున్నారు. టీడీపీ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని కొట్టిపారేసారు.

వరదలతో మరింత బలహీనం

మొన్నటి బుడమేరు వరదలకు నందివాడ మండలం అరిపిరాల సప్టా సమీపంలో గట్టు బుడమేరులోకి జారిపోయింది. విద్యుత్ స్తంభాలు సైతం ఒరిగిపోయాయి. మరో పర్యాయం బుడమేరుకు వరదలు వస్తే గట్టు తెగిపోయి ఊళ్లను ముంచేసే ప్రమాదం నెలకొని ఉందని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గట్టును పటిష్టం చేయాలని కోరుతున్నారు.

బుడమేరు మట్టిని అమ్మేసుకుని

నందివాడ మండలం చేదుర్తిపాడు, గన్నవరం మండలం కొయ్య గూరపాడు గ్రామాల మధ్య బుడ మేరులో యథేచ్ఛగా మట్టిని తవ్వేసుకుని అమ్మేసుకున్నారు. అమ్ముకున్న మట్టి విలువ సుమారు రూ.150 కోట్లు ఉంటుందని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. బుడమేరు గట్టు పటిష్టత పనులు చేపట్టిన కాంట్రాక్టర్ గత వైసీపీ హయాంలో మాజీ మంత్రి కొడాలి నాని చెప్పిందే వేదంగా నడుచుకున్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముగ్గురు కూటమి ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు టీడీపీ వర్గాల్లో వినికిడి. వీరిని ప్రసన్నం చేసుకుని కాంట్రాక్టులు చేపట్టాలని ప్లాన్ చేసుకున్నట్లు సమాచారం.

సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపండి

మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ బాలాజీ

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల స్వీకరణ



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ బాలాజీ, జేసీ గీతాంజలిశర్మ

మచిలీపట్నం, డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక(మీకోసం)లో వచ్చే అర్జీలను పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో సోమవారం జేసీ గీతాంజలిశర్మ, ఏఎస్పీ వీవీ నాయుడు, ఇన్‌చార్జి డీఆర్వో శ్రీదేవి, ఆర్డీవో కె.స్వాతి తదితరులతో కలసి ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఉయ్యూరు మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన రైతు లుక్కా ఓంకారం తన కుమారుడికి, తనకు చెందిన 477 బస్తాల ధాన్యం మిల్లుకు వెళ్లకుండా పొలం వద్దనే ఉండిపోయాయని, ధాన్యం విక్రయించేందుకు వెళితే అధికారులు పట్టించుకోవడం లేదని, వాతావరణంలో మార్పులతో ఆందోళన చెందుతున్నామని, ధాన్యం కొనుగోలు చే సేలా చర్యలు తీసుకోవాలని అర్జీ అందజేశారు. పెడన పురపాలక సంఘం 10వ వార్డుకు చెందిన మల్లా శాంతి తన కుమారుడు పుట్టుకతోనే అంధుడని, ప్రస్తుతం రూ.6వేలు పింఛను వస్తోందని, నెలకు రూ.15వేల పింఛను ఇప్పించాలని కోరుతూ అర్జీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కన్నమనాయుడు పాల్గొన్నారు.

పనిచేసే ప్రదేశాల్లో మహిళలకు రక్షణ

పనిచేసే ప్రదేశాలలో మహిళలకు రక్షణ కల్పించేందుకు లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిహారం చట్టం-2013 అమలులోకి వచ్చిందని కలెక్టర్ బాలాజీ తెలిపారు. ఈ చట్టంపై అవగాహన కల్పించేలా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రూపొందించి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన బోర్డును కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు. కార్యాలయాలు, కర్మాగారాలు, స్వయం ఉపాధి ప్రదేశాలలో పది మంది కంటే అధికంగా మహిళలు ఉంటే అక్కడ ఈ చట్టం అమలు చేసేందుకు ప్రత్యేక అంతర్గత కమిటీలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలు లైంగిక వేధింపులకు గురైనఘటనలపై విచారణ చేసి, ఈ కమిటీలు నివేదికలు సమర్పిస్తాయని చెప్పారు. ఈ నివేదికల ఆధారంగా బాధ్యులపై చట్టప్రకారం శిక్షలు, జరిమానాలు అమలు చేస్తారని తెలిపారు. ఐసీడీఎస్ పీడీ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలకు పరిష్కారం

కృష్ణలంక, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో లక్ష్మీశ, జేసీ నిధి మీనా, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాస రావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి ఎస్ఓపీ ప్రకారం నాణ్యతతో పరిష్కరించాలని చెప్పారు. ఇందుకు జిల్లాస్థాయి అధికారులు, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అర్జీల న్నింటిని నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని వివరించారు.



ప్రజా సమస్యలు వింటున్న కలెక్టర్ లక్ష్మీశ

ఇక మామిడి పంటలకు బీమా సౌకర్యం

ఎన్టీఆర్ జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్

కృష్ణలంక, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ జిల్లాలో మామిడి పంటలకు ప్రభుత్వం వాతావరణ ఆధారిత బీమా పథకంలో అవకాశం కల్పించిందని ఎన్టీఆర్ జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రీమియం, గడువు, బీమా వర్తింపు అంశాలు వెల్లడించారు. అగ్రికల్చర్ ఇన్సూరెన్సు కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో బీమా చెల్లింపునకు ఒప్పందం చేసుకొందని తెలిపారు. రైతులు బీమా ప్రీమియం ఎకరాకు రూ.2,050 చొప్పున ఈ నెల 15 లోగా చెల్లించాలని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతింటే ఎకరాకు రూ.41 వేలు వర్తిస్తుందని తెలిపారు. ఈ బీమా పథకాన్ని ఈ సంవత్సరం డిసెంబరు 15 నుంచి వచ్చే ఏడాది మే 31 వరకు ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో అధిక వర్షం, గాలిలో తేమ శాతం, వాతావరణం వ్యత్యాసం, అధిక గాలులు తదితర కారణాలతో నష్టం వాటిల్లితే, ప్రభుత్వ నిబంధనల మేరకు అంచనా వేసి బీమా వర్తింపు చేస్తారని తెలిపారు. ప్రీమియం చెల్లించే రైతులు తమ బ్యాంకు అకౌంట్ జిరాక్సు, ఆధార్ కార్డు జిరాక్స్, భూమి పాస్ బుక్ జిరాక్సు, పంట నష్టం వేసినట్లు ధృవీకరణ పత్రాలను వెంట తీసుకెళ్లాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పథకం ఐదేళ్ల వయస్సు ఉన్న చెట్లకే బీమా వర్తిస్తుందని, రైతులు మీసేవ లేదా దగ్గరలో ఉన్న బ్యాంకు ద్వారా లేక నేరుగా పీఎంఎఫ్‌బీవై పోర్టల్‌లో మొబైల్ ద్వారా ప్రీమి యం రూ.2,050 చెల్లించవచ్చునని తెలిపారు. ఇతర వివరాలకు మీ దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో గానీ, ఉద్యాన అధికారులను గానీ సంప్రదించాలని కోరారు.

అర్ధరాత్రి అక్రమాలు

(5వ పేజీ తరువాయి)

అర్ధరాత్రిపూట ఈ గ్రావెల్‌ను తరలించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. గుట్టుచప్పుడు కాకుండా నెల రోజులుగా ఈ తంతు సాగిస్తున్నారు. ఇక్కడి మట్టి అంబాపురంలోని శ్రీసిటీ వెంచర్‌కు తరలిపోతోంది. అలాగే, రియల్ వెంచర్లకు, ఇతర ప్రాంతాలకు భారీగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కిందటి వైసీపీ ప్రభుత్వ హయాంలోని మాఫియానే ఇందులోనూ ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఈ అడ్డగోలు వ్యవహారాన్ని షాబాద గ్రామస్తులు అడ్డుకున్నారు. ఆ తర్వాత రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగటంతో ఈ అక్రమం వెలుగుచూసింది. అక్రమంగా క్వారీయింగ్ జరుపుతున్న ప్రాంతంలో రెవెన్యూ అధికారులు తనిఖీ చేసి ఒక ఎక్స్‌కవేటర్, లారీని స్వాధీనం చేసుకున్నారు.

ముగ్గురూ ముగ్గురే..

(5వ పేజీ తరువాయి)

పేకాట శిబిరం నిర్వహించారు. ఈ సమాచారం అందుకున్న అశోక్‌క్రాంతి, రామకృష్ణ, మొజాహిద్‌లు అధికారులకు విషయం చెప్పారు. భారీ శిబిరమని అధికారులు వాహనాల్లో నందిగామ వద్దకు వెళ్లారు. అంతకుముందే శిబిరం వద్దకు వెళ్లిన ఈ ముగ్గురూ.. అధికారులకు ఆ ప్రాంతమెక్కడో చెప్పలేదు. కట్ చేస్తే.. కాసేపటికి శిబిరం నుంచి అంతా పారిపోయారని సమాచారమిచ్చారు. ఈ విషయంలోనూ ఈ త్రయంపై ఆరోపణలు బలంగా వచ్చాయి. ఈ ముగ్గురి పరిస్థితిపై లోగడ పనిచేసిన అధికారులకు పలువురు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. దీనిపై మరింత చెలరేగిపోయారు. ఈ రెండు పేకాట శిబిరాల వద్ద జరిగిన వ్యవహారాల కథలు పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు వద్దకు వెళ్లాయి. తొలుత అశోక్‌క్రాంతి, రామకృష్ణ, మొజాహిద్‌లను టాస్క్‌ఫోర్స్ నుంచి బదిలీ చేశారు. దీనిపై అంతర్గత విచారణకు ఆదేశించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

నేడు సీపీఎస్ ఉద్యోగుల చలో విజయవాడ!

- ఏపీసీపీఎస్ఈఏ నేతృత్వంలో ధర్నాచౌక్‌లో ఆందోళన
- డిప్యూటీ సీఎం పవన్, మంత్రి నారా లోకేష్‌లకు ఆహ్వానం
- కార్యక్రమానికి ఉభయులు దూరం
- ఛలో విజయవాడకు తాము పిలుపు ఇవ్వలేదు
- జాగరూకతతో వ్యవహరించాలి
- ఏపీసీపీఎస్ఈఏ (ఏపీజీఈఏ) అనుబంధం సంఘం

విజయవాడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పాత పెన్షన్ పథకం (ఓపీఎస్) పునరుద్ధరణ కోరుతూ సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఏపీసీపీఎస్ఈఏ మంగళవారం 'ఛలో విజయవాడ'ను తలపెట్టింది. ధర్నాచౌక్‌లో నిర్వహించే ఛలో విజయవాడలో వేలాది మంది సీపీఎస్ ఉద్యోగులు పాల్గొనబోతున్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌లను ఆహ్వానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరిద్దరూ పాల్గొనే అవకాశం లేదని తెలుస్తోంది. కిందటి వైసీపీ ప్రభుత్వ హయాంలో దగాకు గురైన సీపీఎస్ ఉద్యోగులు పాత పెన్షన్ స్కీమ్‌ను సాధించుకునేందుకు ఛలో విజయవాడ వంటి పోరాటాల స్ఫూర్తితో ముందుకు సాగుతామని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కోరుకొండ సతీష్ తెలిపారు. ఇది ప్రభుత్వంపై చేస్తున్న పోరాటం కాదని, కేవలం తమ న్యాయబద్ధమైన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావటం కోసం చేస్తున్న ఆందోళన మాత్రమేనన్నారు. కిందటి ప్రభుత్వ ఓపీఎస్ ఇస్తామని నమ్మించి జీపీఎస్ పేరుతో సీపీఎస్ ఉద్యోగులను మోసం చేసిందన్నారు. నమ్మక ద్రోహానికి పాల్పడిన కిందటి ప్రభుత్వానికి సీపీఎస్ ఉద్యోగులు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో గతంలో ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యుటీలు వంటివి సాధించుకోవటం జరిగింది. కూటమి ప్రభుత్వంపై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని, తమ ఆవేదన చెప్పుకోవటానికే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

మేము ఆందోళనలకు పిలుపు ఇవ్వలేదు.. ప్రభుత్వానికి ఏడాది సమయం ఇస్తున్నాం -కరిమి రాజేశ్వరరావు

ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం తరపున తాము ఎలాంటి ఆందోళనలకు పిలుపునివ్వలేదని ఏపీసీపీఎస్ఈఏ (ఏపీజీఈఏ అనుబంధం) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాజీ పఠాన్, కరిమి రాజేశ్వరరావులు తెలిపారు. సోమవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ అధికారం వచ్చిన నాటి నుంచి తమకు ఒక ఏడాది సమయం ఇవ్వాలని ప్రభుత్వం కోరటం జరిగిందని తెలుపుతూ తాము ఏ విధమైన ఆందోళనలకు ప్రకటన చేయలేదని తెలిపారు. గతంలో సీఎం ఇంటి ముట్టడి పేరుతో అత్యుత్సాహం ప్రదర్శించటంతో వేలాది మందిపై కేసులు నమోదయ్యాయని రాజేశ్వరరావు చెప్పారు.

వక్ఫ్‌బోర్డులోకి ఇద్దరు మహిళా సభ్యులు

అమరావతి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వక్ఫ్ బోర్డులో ఇద్దరు మహిళా సభ్యులను ప్రభుత్వం నియమించింది. ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, హైకోర్టు న్యాయవాది అఫీయను రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సభ్యులుగా నియమిస్తూ సోమవారం ఈ మేరకు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆర్టీసీ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ఎండీకి ఎన్ఎంయూఏ లేఖ

విజయవాడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ ఎండీకి ఏపీపీటీడీ ఎన్ఎంయూఏ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీవీ రమణారెడ్డి, వై శ్రీనివాసరావులు సోమవారం లేఖ రాశారు. సంస్థలో పనిచేసే అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, డీఈవోలు, ఆన్‌కాల్ డ్రైవర్లు, హైర్ బస్ డ్రైవర్ల సమస్యలను తమ లేఖలో ప్రస్తావించారు. సంస్థ కోసం అహర్నిశలూ పనిచేస్తున్న వీరికి ఉద్యోగ భద్రత లేకపోవటం ఆందోళనకరమని తెలిపారు. ఆర్టీసీలోని అవుట్‌సోర్సింగ్ కేటగిరీ ఉద్యోగులను కూడా ఆప్కాస్ పరిధిలోకి తీసుకురావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

గురుకుల విద్యార్థులకు నాణ్యమైన వైద్యం

ఎయిమ్స్, సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఎంవోయూ

అమరావతి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమ గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. గురుకుల పాఠశాలల విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించేందుకు మంగళగిరి ఎయిమ్స్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. సోమవారం సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్, ఎయిమ్స్ రిసెర్చ్ డీన్ డాక్టర్ దీప్తి ఎంఓయూపై సంతకాలు చేశారు. బిల్డింగ్ హెల్తీ ఎన్విరాన్‌మెంట్ అండ్ ఎంపవరింగ్ అడోలెసెంట్స్ ప్రాజెక్టులో భాగంగా గురుకులాల్లో పోషకాహార లోపం, రక్తహీనత, దీర్ఘకాలిక వ్యాధులున్న విద్యార్థులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందిస్తారు. మొదటగా రాష్ట్ర వ్యాప్తంగా 40 పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేయనున్నారు.

బీసీ హాస్టళ్ల పర్యవేక్షణపై మరింత శ్రద్ధ

ఏబీసీ వెల్ఫేర్ అధికారుల పరిధుల మార్పు

అమరావతి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ మరింత మెరుగుపరిచేందుకు అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పాయింట్లను సర్దుబాటు చేస్తూ బీసీ సంక్షేమశాఖ ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 747 ప్రీమెట్రిక్, 362 పోస్టు మెట్రిక్‌లతో కలిపి రాష్ట్రంలో 1109 బీసీ సంక్షేమ వసతి గృహాలున్నాయి. ఈ హాస్టళ్లను రెండు స్థాయిల్లో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్లు పర్యవేక్షిస్తుంటారు. 1109 బీసీ సంక్షేమ హాస్టళ్లు 26 జిల్లాల్లో ఉన్నప్పటికీ అన్ని జిల్లాల్లో సమానంగా హాస్టళ్లు లేవు. జిల్లాల విభజనతో అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో 8 హాస్టళ్లు ఉంటే శ్రీకాకుళం జిల్లాలో 81 హాస్టళ్లున్నాయి. మొదటి స్థాయి సూపర్‌వైజర్లుగా ఉన్న అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ల పాయింట్లను సర్దుబాటు చేయడం ద్వారా హాస్టళ్లను మరింత మెరుగ్గా పర్యవేక్షించే అవకాశముంటుందని ప్రభుత్వం భావించి ఈ మేరకు సర్దుబాటు చర్యలు చేపట్టింది.

'ఏపీఈఆర్‌సీ అడ్వైజరీ కమిటీ'కి దరఖాస్తుల ఆహ్వానం

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): వివిధ రంగాల్లోని వారి నుంచి సలహాలు, సూచనల తీసుకునేందుగాను 21 మంది మించకుండా వేసే రాష్ట్ర సలహా సంఘం కోసం దరఖాస్తులు పంపాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) ప్రకటన విడుదల చేసింది. పరిశ్రమలు, వాణిజ్యం, వ్యవసాయం, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు, రవాణా, కార్మికులు, పరిశోధన తదితర సంస్థలకు చెందినవారు ఈ నెల 21వ తేదీలోగా కమిషన్‌కు దరఖాస్తులు పంపాలని ఏపీఈఆర్‌సీ వెబ్‌సైట్ ద్వారా కోరింది.

నేటి నుంచి రంగా వర్సిటీలో ఎన్నారై కోటా సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలల్లో బీఎస్సీ అగ్రికల్చర్, కమ్యూనిటీ సైన్స్, ఎన్నారై కోటా కింద బీఎస్సీ అగ్రికల్చర్ సీట్లకు మంగళవారం నుంచి ఈ నెల 13 వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ రామచంద్రరావు తెలిపారు. వర్సిటీలోని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

కళా ఉత్సవ్ పోటీలు ప్రారంభం

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రాచీన కళలను ప్రోత్సహించాలని, కళలను సహ పాఠ్యాంశాలుగా మార్చుకుని విద్యార్థులు రాణించాలని సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు అన్నారు. రెండు రోజుల 'కళా ఉత్సవ్' పోటీలను సోమవారం విజయవాడలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు కళలను నేర్చుకోవడం ద్వారా ప్రశాంతత పెరుగుతుందని, ఆహ్లాదకర వాతావరణం అలవాటు అవుతుందని అన్నారు. కళలను ప్రోత్సహించడం వల్ల వారసత్వ సంపదను కాపాడుకోవచ్చన్నారు. కాగా, విద్యార్థులకు గాత్ర సంగీతం, వాయిద్య సంగీతం, నృత్యం, థియేటర్, దృశ్య కళలు, కథలు చెప్పడం ఆరు విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించారు. ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఎంవీ కృష్ణారెడ్డి, 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	104,112, 123
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 625

విదేశీ వైద్య పట్టాలను వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలి

ఆటోనగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి కార్యాలయం వద్ద 120 మంది విదేశీ వైద్య విద్యార్థులు సోమవారం నిరసన ప్రదర్శన చేశారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న శాశ్వత రిజిస్ట్రేషన్‌ను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో విదేశీ వైద్య పట్టా కలిగిన విద్యార్థుల అభ్యర్థనలను రెండు వారాలకే పూర్తి చేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే రిజిస్ట్రేషన్‌లో జాప్యం జరుగు తుందన్నారు. స్పందించిన ఏపీఎంసీ రిజిస్ట్రార్ నూతనంగా జారీ చేసిన నేషనల్ మెడికల్ కౌన్సిల్ నోటిఫి కేషన్ ప్రకారం విదేశీవైద్య పట్టాలకు సంబంధించి ఆయా దేశాల ఎంబసీల నుంచి ధ్రువీకరణ తప్పనిసరిని తెలిపారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లి వాటిలో సాధ్యమైనన్ని సమస్యలను పరిష్కరించేలా చూస్తానని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హామీ ఇచ్చారు. అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయ ఆవరణలో రాష్ట్ర వీరవసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 32వ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథి గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమా నికి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధితో ఉన్నారని వివరించారు. సీఎం చంద్రబాబు ఎన్నికల్లో చెప్పిన విధంగానే రూ.3వేలు ఉన్న దివ్యాంగుల పింఛన్ రూ.6వేలుకు పెంచారని, రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించడం, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు నష్ట పరిహారం అందజేయడం వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. వీరవసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల లక్ష్మీనారాయణ మాటాడుతూ



ఎమ్మెల్యే గద్దెకు సమస్యలు వివరిస్తున్న అధ్యక్షుడు మల్లెల లక్ష్మీనారాయణ

దివ్యాంగుల పింఛన్లు రూ.6వేలకు పెంచినందుకు సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని దివ్యాంగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేయడమే కాకుండా వ్యక్తిగతంగా వారి జీవనోపాధికి సహాయం చేస్తానన్న ఎమ్మెల్యే గద్దెకు లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంఘ కార్యదర్శి షేక్ నూర్ అహ్మద్, సంఘం రాష్ట్ర నాయకులు బొమ్మన బోయిన రమేష్, మహిళా నాయకురాలు బేబి సరోజిని, ఏసుగంటి కృష్ణారావు, అమ్ములు, వీరభద్రం, సతీష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అభినందనలు

కార్యకర్తలే టీడీపీకి పెట్టని కోట అని, అంకిత భావంతో పనిచేసిన కార్యకర్తలను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అభినందనల్లో ముంచెత్తారు. తూర్పులో టీడీపీ యాప్‌ను చురుగ్గా వినియోగిస్తూ టీడీపీ కోసం ఒక డిజిటల్ సైనికుడిలాగా పనిచేసిన ఏడుగురు కార్యకర్తలకు రాష్ట్ర పార్టీ బహుమ తులను అందజేసింది.

సదరు గిఫ్ట్ ప్యాకెట్‌లను అడపా శివనాగేం ద్రరావు, మందల రాజ్యలక్ష్మి, బొల్లు ధన్యశ్రీ, పెరసాని వసంత్, వీఎంఎస్‌రావు, కొత్తా మురళీ, కోగంటి రాంబాబులకు గద్దె రామ్మోహన్ అందజేశారు.

మీ కోసం

మీ సమీపంలోని స్థానిక సమస్యలను పరిష్కరించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా?
అయితే ఆ సమస్యను ఒక ఫొటో తీసి చిన్న క్యాప్షన్‌తో మాకు పంపండి. దానిని పరిష్కరించేలా ఆంధ్రజ్యోతి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుంది.
మీరు పంపే సమస్య వ్యక్తిగతమైనది కాకూడదు.
పది మందికి, మీ ప్రాంత వాసులందరీ సమస్య అయి ఉండాలి.
మీరు పంపాల్సిన వాట్సప్ నెంబరు
9985411602
సమయం : ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు పంపాలి

వ్యాసరచన పోటీల విజేతలకు అభినందన

మొగల్రాజపురం, డిసెంబరు 9 (ఆంధ్ర జ్యోతి): సత్యసాయి సేవా సంస్థల విద్యా విభాగం ఆధ్వర్యంలో జరిగిన వ్యాసరచన పోటీల్లో నగర స్థాయిలో తమ విద్యార్థినులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారని పీబీ సిద్ధార్థ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. సోమవారం కళాశాలలో



నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన విద్యార్థినులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ వ్యాసరచన పోటీల్లో తెలుగు విభాగంలో డిగ్రీ విద్యార్థిని ఎలిజిబెత్ రాణి ప్రథమ బహుమతి, ఆంగ్ల విభాగంలో మోహన ద్వితీయ బహుమతి సాధించారని చెప్పారు. విద్యార్థినులను కళాశాల యాజమాన్యం అధ్యాపకేతర, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

అవినీతి .. సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్య

ఏఎండీ ఇంతియాజ్

విజయవాడ కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అవినీతి అనేది ప్రపంచ దేశాలన్నింటినీ ప్రభావితం చేస్తున్న ఒక సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్య అని విశ్రాంత ఐఏఎస్ అధికారి ఏఎండీ ఇంతియాజ్ పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసి యేషన్, ఆంధ్ర లయోలా కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్రా లయోలా కళాశాలలో 'అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం' సందర్భంగా 'అవినీతి అంతం-అదే మన పంతం' అనే అంశంపై కవిసమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రజా స్వామ్య సంస్థల పునాదుల్ని ఈ అవినీతి బలహీన పరుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ



కవులను అభినందిస్తున్న మాజీ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్, డాక్టర్ సమరం తదితరులు

జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సమరం మాట్లాడుతూ అవినీతి ప్రజాస్వామ్య వ్యవస్థల్ని బలహీనపరుస్తుందన్నారు. విజయనగరం జిల్లా గుర్ల మండలానికి చెందిన అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ బి.కామేశ్వరరావు చేస్తున్న సేవల కు, ఆయన నిజాయితీని అభినందిస్తూ ఉత్తమ సేవా పురస్కారం అందచేశారు. ఈ కార్యక్రమానికి వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అంతర్జాతీయ అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్తా సభాధ్యక్షులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీఏపీ కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, గాంధీ దేశం వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఆర్.ఆర్.గాంధీ నాగరాజన్ పాల్గొన్నారు. 13 మంది రచయితలు తమ కవితలతో సభను ఉత్తేజపరిచారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్ రాజు, తెలుగు శాఖాధ్యక్షుడు డాక్టర్ కె.శేఖర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ ఆర్.రవీంద్రభాస్, డాక్టర్ డి.కృపారావు, బి.వెంకటేశ్వరరావు, స్నేహల విమల్ శుక్ల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- కలెక్టర్‌కు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయికుమార్ వినతి



కృష్ణలంక, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్‌లో వున్న ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ లక్ష్మీశకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యాలు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని అంటున్నారని, వచ్చే నెలలో డిగ్రీ, ఇంజినీరింగ్ పరీక్షలు మొదలవుతున్నాయని, గతంలో పెండింగ్‌లో వున్న బకాయిలు చెల్లిస్తేనే పరీక్షలకు అనుమతిస్తామని కళాశాల యాజమాన్యాలు చెబుతున్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రీ యింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని సాయికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కార్తీక్, రంజిత్, జగదీష్, సురేష్, ప్రమోద, అవినాష్, మధు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మొగల్రాజపురం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక జూబ్లీ ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం, 11కేవీ గిరిపురం ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు, మెయింటెనెన్స్ నిమిత్తం మధుగార్డెన్ ఏరియా, విగ్నేష్ ఆసుపత్రి ఏరియా, శిఖామణి సెంటర్, బోసం ఆసుపత్రి, నెహ్రూనగర్, అంబేడ్కర్ వీధి, రామశాస్త్రి వీధి, ప్రజాశక్తినగర్, గిరిపురం, గాస్పెల్ హాల్ ఏరియాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు కార్యనిర్వాహక ఇంజినీర్ పి.రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

అలరించిన ఘంటసాల పాటలు



కళాకారులను అభినందిస్తున్న పీవీఎస్ఎన్ శర్మ, విజయ కుమార్ తదితరులు

విజయవాడ కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్ర జ్యోతి) : శ్రీ ఘంటసాల సంగీత కళా సమితి ఆధ్వర్యంలో గాన గంధర్వ శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 102వ జయంతి వేడుకలు గాంధీనగర్‌లోని హనుమం తరాయ గ్రంథాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.కృష్ణమాచార్యులు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు, సాహితీవేత్త స్వర్ణ మంగళంపల్లి, శాస్త్రీయ, లలిత, సినీ గాయనిలకు ఘంటసాల అవార్డు-2024 బహూకరించారు. నారుమంచి శ్రీనివాసమూర్తి(డ్రమ్స్ వాయిద్యకారులు), రాజగోపాలచారి, (తబలా వాయిద్యకారులు)లకు ఆత్మీయ సత్కారం చేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా జరిగిన సినీ సంగీత విభావరిలో స్వర్ణ, దుర్గా సౌజన్య, పద్మజ, స్వాతి, పీవీఎస్ఎన్ శర్మ, పి.విజయ కుమార్, శ్రీహరి, కేవై ప్రసాద్, పవన్‌కుమార్, ప్రసాదరెడ్డిలు ఆలపించిన ఘంటసాల పాటలు ఆహూతులను ఆద్యంతం అలరించాయి.

ఎన్ఆర్ఐలో అధ్యాపక నైపుణ్యాభివృద్ధి సదస్సు



సదస్సులో పాల్గొన్న లెక్చరర్లు, ఎన్ఆర్ఐ కళాశాల చైర్మన్ వెంకట్రావు

విజయవాడ కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆగిరి పల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సోమవారం ఏఐసీటీఈ అటల్ ప్రాయోజిత అధు నాతన స్థాయి అధ్యాపక నైపుణ్యాభివృద్ధి సదస్సు జరిగింది. ఈ సదస్సులో కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్.వెంకట్రావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యుత్ వాహనాల వినియోగం మరింత పెరుగుతుందని దానికి తగినట్లుగా అధ్యాపకులు విద్యుత్ వాహనాలపై మరింత పరిశోధన చేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.నాగభాస్కర్ మాట్లాడుతూ విద్యుత్ వాహనాల పనితీరును మరింత అభివృద్ధి పరిచేలా అధ్యాపకులు తగు పరిశోధన చేసి పేటెంట్స్ పొందాలని సూచించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పి.శంకర్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాలలో పవర్ ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఎలా ఉపయోగించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి అండ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సదస్సు కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.సాంబశివరావు ఈఈఈ అధ్యాపకులు, వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

వాహనచోదకులు ట్రాఫిక్ ఆంక్షలు పాటించాలి

సీపీ ఎస్వీ రాజశేఖరబాబు



ప్రధాన కూడళ్లను క్షేత్రస్థాయిలో సందర్శించిన సీపీ ఎస్వీ రాజశేఖర బాబు

గుణదల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నగరంలో ట్రాఫిక్ రోజు రోజుకు పెరిగి పోతున్న తరుణంలో వాహన చోదకులు ట్రాఫిక్ ఆంక్షలు విధిగా పాటించాలని నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు స్పష్టం చేశారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి నగర పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు ట్రాఫిక్ సీఐలు, ఎస్ఐల సమ క్షంలో సోమవారం నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద రద్దీని పరిశీలించి అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఫ్రీలెఫ్ట్ సౌలభ్యం, డివైడర్ కటింగ్ ఏర్పాటు, ప్రధాన జంక్షన్ల వద్ద నిర్మించిన గ్రీనరీ ఐలాండ్ల కుదింపు, జంక్షన్లలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ఏర్పాటు తదితర అంశా లపై ఆయన దృష్టి పెట్టారు. స్క్యూబ్రిడ్జి వద్ద బెంజిసర్కిల్ నుంచి రామలింగేశ్వర్ నగర్ వెళ్లేందుకు డివైడర్ కటింగ్ ప్రతిపాదనపై అధికారులతో చర్చించారు. రామవరప్పాడు వద్ద తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమా దాలను తగ్గించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాఫిక్ ఉన్నత అధికారులతో సమాలోచనలు చేశారు. ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రదేశాల్లో వాహనాలు పార్క్‌చేసి వెళ్లిపోయే వారిని ఉపేక్షించవద్దని ఆదేశించారు. నోపార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు పార్క్‌చేసే వారికి జరిమానాలు విధించాలన్నారు. ఫుట్‌పాత్‌లపై పాదచారులు నడిచేందుకు వీలు లేకుండా వ్యాపారాలు చేసే వారిపై కేసులు నమోదు చేయాలని చెప్పారు. నగరంలో తిరిగే సర్వీస్ ఆటోల్లో చెవులు హోరెత్తించేలా ఏర్పాటు చేస్తున్న సౌండ్‌సిస్టంలను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని చెప్పారు. కమిషనర్ వెంట ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ఏ.వి.ఎల్ ప్రసన్న కుమార్, ట్రాఫిక్ సీఐలు, ఎస్ఐలు ఉన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఫాదర్ ప్రకాష్, చిన్నారులు

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మొగల్రాజపురం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆరవ డివిజన్ ఫాతిమా దేవాలయం ఆర్సీఎం చర్చిలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఫాదర్ ఎం.ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగ గొప్పతనం మనిషి మరో మనిషికి సాయంగా ఉండాలనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలనే ఉద్దేశంతో, పిల్లల్లో ఐకమత్యం, మత సామరస్యం వెల్లివిరియాలని సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం దేవుని ప్రార్థన, క్రిస్మస్ ఔచిత్యాన్ని వివరించారు. చిన్నారులు, నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రిస్మస్ తాత వేషంలో, దేవ దూతల అలంకరణలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సిస్టర్ కుచేలమ్మ, ఫ్రాన్సిస్ రాజ్‌కుమార్, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతకు సూచిక క్రిస్మస్ ట్రీ అలంకరణ



నోవాటెల్ హోటల్‌లో అలంకరించిన క్రిస్మస్ ట్రీ

ఆటోనగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ చెట్టు దీపాల అలంకరణ కేవలం ఒక వేడుక మాత్రమే కాదని ఐక్యతకు సూచికని, స్ఫూర్తితో మన సమాజం కలిసి రావాల్సిన తరుణమిదని నోవాటెల్ హోటల్ మేనేజర్ మనీష్ పాఠక్ అన్నారు. సోమవారం నోవాటెల్ హోటల్‌లో క్రిస్మస్ ట్రీ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఎంతో ప్రతిష్ఠాత్మకమైన సంప్రదాయానికి నాంది పలుకుతుందన్నారు. క్రిస్మస్ కేక్‌లు, బెల్లం హౌస్ ప్రదర్శనలతో లాబీలను అలంకరించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హోటల్ సిబ్బంది పాల్గొన్నారు.



అన్నవరం రామస్వామి వాయులీన కచేరీ

వీనులవిందుగా రామస్వామి వాయులీన కచేరీ

విజయవాడ కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గాయక సార్వభౌమ సంగీత పరిషత్ సంస్థ, స్వరఝరి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పారుపల్లి రామకృష్ణయ్య పంతులు 141 జయంతి ఉత్సవాలలో భాగంగా ఐదో రోజు సోమవారం సత్యనారాయణపురం శివరామకృష్ణ క్షేత్రంలో వాయులీన విద్వాం సులు అన్నవరం రామస్వామి వాయులీన కచేరీ జరిగింది. ఈ కచేరీలో పెరవలి నందకుమార్ గుంటూరు-జతవాద్యం సహకారంతో పారుపల్లి సుబ్బారాయ ఫల్గున్-మృదంగంతో, హరిబాబు ఘటం వాయిద్యంతో సహకారం అందించారు. కార్యక్ర మాన్ని మోదుమూడి సుధాకర్, అంజనాదేవిలు పర్యవేక్షించారు.

వారెవ్వా..వాగ్గేయకారుల పెయింటింగ్



విజయవాడ కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కృష్ణవేణి సంగీత నీరాజనం ఉత్సవాల్లో ప్రముఖ ఆర్టిస్ట్ సాంస్కృతిక శాఖ మాజీ డైరెక్టర్ డాక్టర్ రేవులపల్లి మల్లికార్జునరావు చిత్రించిన వాగ్గేయకారుల పెయింటింగ్ ఆకర్షణీయంగా నిలిచింది. అన్నమయ్య, త్యాగరాజస్వామి, ముత్తుస్వామి దీక్షితార్, పురందరదాసు, శ్యామశాస్త్రి చరిత్రలను తెలియ జేస్తూ పెయింటింగ్ గీశారు. అది నచ్చిన కేంద్ర పర్యాటక మంత్రి సురేష్ గోపి అడిగి మరీ తీసుకెళ్లారు. దాని తాలూకా చిత్రాన్ని బ్యానర్‌పై ప్రింట్ వేసి ప్రదర్శనలో ఉంచారు

రేవులపల్లి మల్లికార్జునరావు గీసిన పెయింటింగ్

విజయవంతంగా ప్రదర్శింపబడుచున్నది at NAVRANG A/c



(తెలుగు) రోజూ 4 ఆటలు 11:30 AM, 2:45 PM, 6:30PM, 9:45 PM
శివకార్తికేయన్, సాయి పల్లవి నటించిన బ్లాక్ బస్టర్ హిట్ మూవీ
ADVANCE BOOKING OPEN ONLINE " BOOK MY SHOW"

నేడే చూడండి
అప్సర సినిమా



రోజూ 4 ఆటలు : 11-00AM, 2-40PM, 6-20PM, 10-00PM
www.justickets.in
www.bookmyshow.com

ఈనెల 13న బ్రహ్మాండమైన విడుదల



స్వర్ణ కాంప్లెక్స్	- విజయవాడ
ఎల్ఇపిఎల్ ఐనాక్స్	- విజయవాడ
పిఆర్ సినిమాస్	- విజయవాడ
బాలాజి	- గుడివాడ
పివిఆర్ సినిమాస్	- మచిలీపట్నం

9866010970

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
➽ బంగారం కొనబడును, బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర: 83338 33368
AJB -225408

WANTED
➽ విజయవాడ మెట్రోపాలిటన్ హోటల్ వారికి స్టాఫ్ కావలెను. ఎలక్ట్రీషియన్, ప్లంబర్, సెక్యూరిటీ గార్డ్స్, హెచ్.కె. సూపర్ వైజర్, హౌస్ కీపింగ్ బాయ్స్, వెయిటర్స్, ఆకర్షణీయమైన జీతం. సంప్ర : 7288 88 5598
AJB -1051

➽ Only for Retires : ప్రముఖ MNC లో వర్క్ ఫ్రం హోమ్ కొరకు ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్, స్టేట్, సెంట్రల్ బ్యాంకర్స్, టీచర్స్, VRS, Ex. సర్వీస్‌మెన్ కావలెను. ఏజ్ 50-75, SAL + PF + ESI కలవు. సంప్ర : 63045 72665
AJB -1052

PLOT FOR SALE
➽ 450 ఎకరాల వెంచర్ నందు 11 సెంట్లు భూమి కేవలం రూ. 5,00,000/- మాత్రమే స్పాట్ రి. అవకాడో ఫ్రూట్స్‌పై ప్రతి సం.లక్షల్లో ఆదాయం. విజయవాడ నుండి గంట ప్రయాణం. సంప్ర: 83175 28192.
AJG-9638

FLAT FOR SALE
➽ తాడేపల్లిలో ఫ్లోర్‌కి 2 ఫ్లాట్స్ చొప్పున నిర్మించిన 3 BHK & 4 BHK (4272 Sft.) లగ్జరి ఫ్లాట్స్ ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్ 2 కార్‌పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 92464 95388
AJB -389

TO-LET COMMERCIAL
➽ N.T.R. కాలనీ మహానాడు రోడ్డు నందు కాకతీయ జ్యువెల్ కాంప్లెక్స్ నందు 4250 చ.అడుగులు మొత్తంగా గానీ లేక సగముగా గానీ షాపింగ్ కాంప్లెక్స్‌లకు, షోరూమ్‌లకు, బ్యాంకులకు, సూపర్‌మార్కెట్‌లకు అద్దెకు ఇవ్వబడును. సెల్ : 92464 78333 ని సంప్రదించగలరు.
AJB - 225264

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నిర్మించబడిన /క్లెయిమ్స్‌కు, ఇట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥290/- ప్రతి అదనపు లైనుకు రూ॥ 40/- కలర్ 30% EXTRA
1 టౌన్: 99854 09286, పటమట: 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి: 99854 85777, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్: 99854 11733, గన్నవరం, కంకిపాడు: 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166
పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777,
వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240,
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 11868, 99854 85777

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

89 మంది మహిళల మిస్సింగ్ కేసులు
నెల రోజుల్లో పరిష్కారం

గుణదల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నెల రోజుల్లో 89 మహిళా మిస్సింగ్ కేసులను చేధించడం జరిగిందని నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు తెలిపారు. ఉమెన్ మిస్సింగ్ కేసుల పురోగతిపై చర్చించేందుకు నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో జూమ్ మీటింగ్ సోమవారం నిర్వహించారు. ఉమెన్ మిస్సింగ్ కేసుల పరిష్కారం నిమిత్తం ఈ ఏడాది నవంబరు 10న డీసీపీ గౌతమి షాలి ఆధ్వర్యంలో సీఐ చంద్రశేఖర్, మహిళా ఎస్ఐ యు.హైమావతితో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రత్యేక బృందం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఈ మిస్సింగ్ కేసులను చేధించినట్లు తెలిపారు. ఈ మహిళలను వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చామన్నారు. అదేస్ఫూర్తితో మిగిలిన కేసులను కూడా త్వరగా చేదించాలన్నారు.

విద్యార్థి ఆత్మహత్య

పెనమలూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): విజయవాడ శివారు పెనమలూరు మండలంలోని ఒక కార్పొరేట్ కళాశాలలో నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొంటున్న విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్న ఘటన జరిగింది. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నంద్యాలకు చెందిన బణావత్ పరమేష్ నాయక్ (19) అనే విద్యార్థి పోరంకిలోని ఒక కార్పొరేట్ కళాశాల వసతి గృహంలో నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకొంటున్నాడు. ఆదివారం రాత్రి తోటి విద్యార్థులతో కలిసి క్యాంపస్‌లో సినిమా చూసి నిద్రకు ఉపక్రమించాడు. తెల్లవారు జామున విద్యార్థులు నిద్ర లేచి చూసేసరికి బట్టలు ఆరేసుకొనే ఇనుపరాడ్‌కు ఉరేసుకొని ఉన్నాడు. అప్రమత్తమైన కళాశాల యాజమాన్యం విద్యార్థిని ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెదినట్టు వైద్యులు తేల్చారు. విద్యార్థి మృతి వార్త తెలుసుకొన్న అతడి తల్లిదండ్రులు కళాశాల వద్దకు వచ్చి కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు మృతి చెందాడని ఆందోళన వ్యక్తం చేశారు.

కొత్తూరు తాడేపల్లి, నున్నలో క్వారీల తనిఖీ

వన్‌టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కొత్తూరు తాడేపల్లి, నున్న అటవీ శాఖ బీట్ పరిధిలో ప్రైవేట్ భూముల్లో గ్రావెల్స్ కోసం యజమానులు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌వోసీ) ఇవ్వచ్చునా లేదా అన్న దానిపై సోమవారం క్షేత్రస్థాయిలో భౌతిక పరిశీలన చేశారు. ఆయా బీట్ పరిధిలో సుమారు 33 మంది గ్రావెల్ తవ్వకాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే కొంతమంది గ్రావెల్ తవ్వకాలను ప్రారంభించారు. అవి ఏ మేరకు అనుమతించదగినవా? కాదా అనే దానిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్క్వాడ్ డీఎఫ్‌వో టి.శ్రీనివాసరావు, స్క్వాడ్ రేంజర్ రాజా స్థానిక డీఎఫ్‌వో పోతురాజు, కొత్తూరు తాడేపల్లి బీట్ ఆఫీసర్ శంకర్‌తో కలిసి ఆయా బీట్ల పరిధిలో క్వారీ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ నివేదికను స్క్వాడ్ అధికారులు పై స్థాయి అధికారులకు పంపించనున్నారు.

శిక్షణకు 50 మంది తిరువూరు యువత

వన్‌టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ యువతకు నిర్వహిస్తున్న ఉపాధి అవకాశాల అవగాహన సదస్సుకు విజయవాడ పార్లమెంట్ పరిధిలోని తిరువూరు నుంచి 50 మంది యువత పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం సోమవారం ఒక ప్రకటన చేసింది. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారన్నారు. ఎంపీ శివనాథ్ ఆధ్వర్యంలో మొదటి విడతగా తిరువూరు నుంచి 50 మంది పాల్గొన్నారు. గ్రామీణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ జి.నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఈ రంగంలో నిధులు, పథకాలపై వివరించారు. 15కు పైగా స్వయం ఉపాధి పథకాలపై అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు.

రేపు క్యారమ్స్ జట్ల ఎంపికలు

విజయవాడ స్పోర్ట్స్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణా స్కూల్ గేమ్స్ అండర్ -19 పర్యవేక్షణలో ఈ నెల 11న ఉదయం 10 గంటలకు నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని క్యారమ్స్ అసోసియేషన్ హాల్లో ఎస్‌జీఎఫ్ బాలబాలికల క్యారమ్స్ జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నట్టు జిల్లా కార్యదర్శి వీ రవికాంత ఒక ప్రకటనలో తెలిపారు. పీఈటీ పీడీలు ఈ విషయాన్ని గమనించి జిల్లా ప్లేయర్ ఎంట్రీ ఫారంలో పెన్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, ఇతర వివరాలను పూర్తి చేసుకుని ఆ రోజు హాజరు కావాలని ఆమె తెలిపారు.

సాగర్ కమిటీ చైర్మన్ పీఠంపై ఉత్కంఠ

- ఎన్టీఆర్ జిల్లాలోనే అత్యధిక కమిటీలు, డీసీలు
- చైర్మన్ పదవిపై కన్నెత్తి చూడని జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేలు
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న జిల్లా సీనియర్ నేతలు

ఆంధ్రజ్యోతి-నందిగామ: ప్రతిష్టాత్మకమైన నాగార్జున సాగర్ (ఎన్ఎస్ఎల్‌బీసీ) ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పదవి పీఠంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొని ఉంది. మెజారిటీ ఆయకట్టు, ఎక్కువ డిస్ట్రిబ్యూటరీ కమిటీలున్న ప్రాంతాన్ని వీడి ప్రాజెక్ట్‌లో నామమాత్రపు ప్రాతినిధ్యం గల ప్రాంతానికి చైర్మన్ పదవి కట్టబెడుతున్నారన్న సమాచారం పెద్దయెత్తున విమర్శలకు దారి తీస్తోంది. పదవులు కేటాయింపులో సామాజిక, ప్రాంతీయత వంటి అంశాలనూ నిశితంగా పరిశీలించే టీడీపీ ప్రాజెక్ట్ కమిటీ విషయంలోనూ ఆచితూచి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని పార్టీ నేతలు అభిప్రాయ పడుతున్నారు. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల పరిధిలోని ప్రాజెక్ట్ కమిటీ పదవిని అత్యధిక డీసీలు, అత్యధిక ఆయకట్టు గల ఎన్టీఆర్ జిల్లాకు కేటాయించాల్సి ఉందని అభిప్రాయపడుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాకు మంత్రి పదవి కూడా కేటాయించని ప్రభుత్వ పెద్దలు కనీసం జిల్లా స్థాయిదైన ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పదవినైనా కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.



మరమ్మతులకు నోచుకోని ఎన్ఎస్‌పీ కాలువలు

జిల్లాల వారీగా డీసీ పదవులు

ప్రాజెక్ట్ కమిటీ పరిధిలో మొత్తం 17 డిస్ట్రిబ్యూటరీ కమిటీలున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో 13 కమిటీలుండగా, కృష్ణా, ఏలూరు జిల్లాల పరిధిలో రెండేసి చొప్పున డిస్ట్రిబ్యూటరీ కమిటీలున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేట పరిధిలో రెండు డీసీలు, నందిగామ పరిధిలో 4 డీసీలు, మైలవరం పరిధిలో 4 డీసీలు, తిరువూరు పరిధిలో 3 డీసీలున్నాయి. మూడు వంతులకు పైబడి డీసీలు కలిగి ఉన్న ఎన్టీఆర్ జిల్లా అదే స్థాయిలో ఆయకట్టు కూడా కలిగి ఉంది. ఎన్టీఆర్ జిల్లాలో 13 డీసీల పరిధిలో సుమారు రెండున్నర లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా, ఏలూరు జిల్లాలో 35 వేలు, కృష్ణాజిల్లాలో 35 వేల ఎకరాలు మాత్రమే ఆయకట్టు ఉంది. దీన్నిబట్టి ప్రాజెక్ట్ కమిటీలో అత్యధిక భాగం కలిగి ఉన్న ఎన్టీఆర్ జిల్లాకు చైర్మన్ పదవి కేటాయించడమే సముచితమని రైతులు భావిస్తున్నారు.

కాలువల విస్తరణ, నీటి పంపిణీ

ఎన్ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ కమిటీ పరిధిలోని ఆయకట్టుకు తెలంగాణ నుంచి 3528 క్యూసెక్కుల నీరు విడుదలౌతుంది. ఈ నీటి ప్రవాహానికి చివరి భూములు కూడా ఎన్టీఆర్ జిల్లాలోనే ఉన్నాయి. ఇదిలా ఉండగా, నందిగామ పరిధిలో సుమారు 68 ఎత్తిపోతల పథకాలున్నాయి. వీటి నుంచి భారీగా నీరు విడుదలౌతుంది. జగ్గయ్యపేట, మైలవరం పరిధిలోనూ పలు ఎత్తిపోతల పథకాలు నీటిని తోడి పోస్తున్నాయి. సాగర్ నీటి కంటే అధిక మొత్తంలో నీరు ఎత్తిపోతల పథకాల నుంచి వస్తుంది. ఎన్ఎస్‌పీ కాలువల ద్వారానే ఈ నీటి పంపిణీ జరుగుతుంది. ఈ లెక్కన కమిటీ తన విధులను 90శాతం ఎన్టీఆర్ జిల్లాలోనే చేపట్టాలి. వైసీపీ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురై కునారిల్లుతున్న కాలువలకు పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. ఈ అంశాలను పరిగణంలోకి తీసుకుంటే కమిటీ చైర్మన్ పదవిని ఎన్టీఆర్ జిల్లాకే కేటాయించాలి.

నిర్లక్ష్యమెందుకో...

90 శాతం జిల్లాలో అంతర్భాగమై ఉన్న ప్రాజెక్ట్ కమిటీ పదవిని దక్కించుకొనేందుకు ఎన్టీఆర్ జిల్లా ప్రజాప్రతినిధులు ఏమాత్రం దృష్టి సారించకపోవడం విస్మయం కలిగిస్తోంది. గతంలో నామినేటెడ్, పార్టీ పదవులతో పాటు ఏవైనా జిల్లాస్థాయి పదవులుంటే ఎమ్మెల్యేలు ఎవరికి వారు తమ నియోజక వర్గాలకు దక్కాలని ఆరాటపడేవారు. ఎవరికి వారు పోటీపడి అధిష్టానం వద్ద పావులు కదిపేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. ఎమ్మెల్యేలు, ఎంపీ లైట్ తీసుకున్నట్టు తెలుస్తోంది. ఏలూరు జిల్లాకు చెందిన ఒక నేతకు ఈ పదవిని కట్టబెడుతున్నట్టు తెలుస్తోంది. దీనిపై జిల్లాలోని పలువురు సీనియర్ నేతలు పెదవి విరుస్తున్నారు. సదరు నేతకు పార్టీ అధిష్టానం ఆశీస్సులేమైనా ఉన్నాయా లేక తమకెందుకులే అని జిల్లా ప్రజాప్రతినిధులు వదిలేశారా అన్న చర్చ సాగుతుంది. మెజారిటీ ప్రాంతానికే ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పీఠం అందేలా ఎమ్మెల్యేలు, ఎంపీతో పాటు పార్టీ పెద్దలు చర్యలు చేపట్టాలని కూటమి ద్వితీయ శ్రేణి నేతలు డిమాండ్ చేస్తున్నారు. సముచిత నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు.

చోరీ కేసులో నిందితురాలి అరెస్టు

- రూ.12.50 లక్షల బంగారం స్వాధీనం

తిరువూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): బంగారం చోరీకేసులో నిందితురాలిని అదుపులోకి తీసుకొని ఆమె నుంచి రూ.12.50 లక్షల బంగారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో విజయవాడ రూరల్ డీసీపీ మహేశ్వరరాజు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 7న విజయవాడ భవానీపురం నుంచి కంచి నవ్యశ్రీ ఆమె బంధువులు తిరువూరులోని ఫ్యాక్టరీ సెంటర్‌లో బస్సు దిగి ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కగా వీరినే అనుసరిస్తూ వచ్చిన ఇద్దరు మహిళలు వీరితో పాటు ఆటో ఎక్కి, బ్యాగుల్లోని బంగారం అపహరించి వెళ్లిపోయారన్నారు. బాధితులు ఇంటికి వెళ్లి చూసుకోగా బ్యాగులో బంగారం లేకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ గిరిబాబు నేతృత్వంలో 3 టీమ్‌లు దర్యాప్తు చేపట్టారు. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం సమ్మెటవారిగూడెంకు చెందిన మేకల లక్ష్మి పట్టణ శివారు ఆంధ్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తుండగా సీఐ, ఎస్సైలు అదుపులోకి తీసుకొని సోదా చేశారు. ఆమె వద్ద బంగారం దొరకడంతో విచారించగా ఆటోలో బంగారం తానే అపహరించినట్టు చెప్పడంతో ఆమెను అరెస్టుచేసి బంగారం స్వాధీనం చేసుకున్నామని, మరో నిందితురాలి కోసం గాలిస్తునట్టు తెలిపారు. చోరీ జరిగిన 24 గంటల్లో కేసు చేధించిన పోలీసు సిబ్బందిని డీసీపీ అభినందించారు.

నిందితురాలిపై పలు కేసులు

బంగారం చోరీ కేసులో నిందితురాలు మేకల లక్ష్మిపై ఖమ్మం, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్ జిల్లాలో పలు కేసులు నమోదైనట్టు డీసీపీ తెలిపారు. వీఎం బంజరు, కల్లూరు, విస్సన్నపేట, చింతలపూడి పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదైనట్టు వివరించారు. మైలవరం ఏసీపీ వై.ప్రసాదరావు, సీఐ గిరిబాబు, ఎస్సైలు కేవీజీవీ సత్యనారాయణ, వెంకట్రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



బంగారు వస్తువులు పరిశీలిస్తున్న డీసీపీ మహేశ్వరరాజు



అంధ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఒంగోలు జిల్లా జడ్జి రాములు

నాదీ మీ బడే.. ఇక్కడ చదివే పైకొచ్చా..!

- లక్ష్యసాధనకు వైకల్యం అడ్డుకారాదు: న్యాయాధికారి రాములు

గుణదల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): 'ఉన్నత శిఖరాలే లక్ష్యంగా ఎంచుకుని విద్యాభ్యాసం చేస్తే వైకల్యమనేది లక్ష్యసాధనకు అడ్డు కానేకాదని, చిన్నప్పుడు తాను కూడా మిషనరీ స్కూల్‌లోనే చదువుకున్నానని' ఒంగోలు జిల్లా న్యాయాధికారి రాములు అన్నారు. గుణదల్లోని విజయమేరి అంధ పాఠశాలను ఆయన సందర్శించారు. క్రిస్టియన్ మిషనరీ సంస్థ అంధ బాలబాలికలకు వసతి, విద్యాబోధన అందించడం గర్వించదగిన విషయమన్నారు. తన విద్యాభ్యాసం మొత్తం మిషనరీ పాఠశాలలు, కళాశాలల్లోనే సాగిందని నేడు తానీ స్థాయిలో ఉన్నానంటే దానికి లయోల విద్యాసంస్థలే కారణమన్నారు. అంధులు నేడు చాలామంది ఉన్నతస్థాయిలో ఉన్నారని దానికి కారణం వారిలో పట్టుదల పోటీతత్వమే ప్రధాన కారణమన్నారు. కడుపేదరికంలో ఉన్నవారికి సైతం క్రిస్టియన్ మిషనరీ సంస్థలు ఆశ్రయం కల్పించి విద్యా, వైద్యం అందించడం గర్వించదగిన విషయమన్నారు. ఇలాంటి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. చిన్ననాటి నుంచి పోటీతత్వం అలవర్చుకుంటే మంచి ప్రయోజకులవుతారన్నారు. పోటీతత్వంతోపాటు ఓటమిని అంగీకరించడం విజయసాధనకు కృషి చేయడం అలవర్చుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకుంటే మంచిమార్గంలో నడుస్తారన్నారు. విజయమేరీ అంధ బాలబాలికల పాఠశాలలో 130 మంది వసతి పొందడం విద్యనభ్యసించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మీకు ఏ అవసరం ఉన్నా అండగా నిలబడతానని అభయమిచ్చారు. ఒక్కొక్క చిన్నారిని దగ్గరకు తీసుకుని సాధకబాదలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలబాలికల ప్రార్థనలో పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ తరశిల్లా పాల్గొన్నారు.

వేతన బకాయి విడుదల చేయాలి

- కలెక్టర్‌కు వెలుగు యానిమేటర్స్ సంఘం సభ్యుల విన్నపం



కృష్ణలంక, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): వెలుగు డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న డ్వాక్రా వీవోఏ (వెలుగు యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం)లకు మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ వారి మెడకు ఉరితాడులా మారిందని, 5 నెలల వేతన బకాయిలు ఇవ్వలేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనేక ఏళ్లుగా పనిచేస్తూ ఇదే ఉపాధిగా చేసుకొని జీవనం సాగిస్తున్నారని, డ్వాక్రా సంఘాల్లోని పేద మహిళలను కూడగట్టడంలో, బ్యాంకు లావాదేవీల్లో, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో, కొత్తగ్రూపులను ఏర్పాటు చేయడంలో, వీవోఏలు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. అలాంటి వారికి ఈ సర్క్యులర్ అమలు వలన, వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ఈ సర్క్యులర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 13న జరిగే రాష్ట్ర ధర్నాలో పెద్దసంఖ్యలో వీవోఏలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా గౌరవాధ్యక్షురాలు కమల, వీఏవో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్‌కే చాంద్ బేగం, జిల్లా నేతలు సుజాత, వీరులపాడు సీఐటీయూ మండల కార్యదర్శి ఎస్‌కే లాల్ అహ్మద్ గౌస్ పాల్గొన్నారు.



దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణకు చిత్రపటం, శేషవస్త్రం అందజేస్తున్న డిప్యూటీ ఈవో రత్నరాజు

దుర్గమ్మ సన్నిధిలో దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

వన్‌టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సత్యనారాయణ సోమవారం దర్శించుకున్నారు. ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలు అందజేశారు. అమ్మవారి దర్శనానంతరం డిప్యూటీ ఈవో రత్నరాజు ఆయనకు చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేద పండితులు ఆశీస్సులందజేశారు.



ఓవరాల్ చాంప్‌తో ఎన్టీఆర్ జిల్లా స్విమ్మర్లు

జాతీయ ఆక్వాటెక్స్‌లో ఓవరాల్ చాంప్ ఎన్టీఆర్

విజయవాడ స్పోర్ట్స్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం ఆర్‌కే బీచ్‌రోడ్డులోని స్విమ్మింగ్‌పూల్‌లో ఈ నెల 7, 8న జరిగిన 9వ సబ్‌జూనియర్, జూనియర్ వింటర్ ఆక్వాటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఎన్టీఆర్ జిల్లా ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. జిల్లా నుంచి 41 మంది స్విమ్మర్లు బరిలో దిగగా, 24 స్వర్ణాలు, 22 రజతాలు, 13 కాంస్యాలతో మొత్తం 199 పాయింట్లతో అగ్రభాగాన నిలిచారు. ఎం సాయిత్ 25 పాయింట్లు, యు ప్రేమామృత 25 పాయింట్లు, ఎన్ పావని సరయు 25 పాయింట్లను వశం చేసుకున్నారన్నారు. పతకాలను సాధించిన స్విమ్మర్లను జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, ట్రెజరర్ కే రమేష్, సెక్రటరీ ఐ రమేష్‌తో పాటు కోచ్‌లు ఎం మాల్యాద్రి, ఏ లక్ష్మణ్, ఎస్‌కే రఫీ, ఎన్ నితీష్‌కుమార్, గౌతమ్ అభినందించారు.




విజేతలతో నిర్వాహకులు

జాతీయ కరాటేలో సత్తా

విజయవాడ స్పోర్ట్స్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నగరంలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఆదివారం రాత్రి హోరాహోరీగా సాగిన ఇన్విటేషనల్ సీఎం కప్ 15వ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్‌లో విజేతలను నిర్వాహకులు జే హరినాథ్ ప్రకటించారు. బ్రహ్మం షిటోరియా కరాటే అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో జేకే గోజుర్యో కరాటే అకాడమీ విద్యార్థులు పలువురు విజేతలుగా నిలిచారు. వీరిని జేకే ఫౌండర్ జే శ్రీనివాసులు అభినందించారు. నిర్వాహకులు జే దినేశ్, టీవీ సాయికుమార్, నర్సింహారెడ్డి, హర్ష, బ్రహ్మానందం, విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ విజేతలను అభినందించారు.

స్వర్ణాలు సాధించిన వారు: కే భువనసాయి, చార్వి అగర్వాల్, టీ హర్షిత, బీ లిప్సిక, డీ శరణ్య, జెనీత్, యస్విన్ సదాశివ, చుజిత్ మనీశ్వర్, వెంకట నాగసాయి ప్రసాద్‌రెడ్డి, ఈశ్వర్ కృష్ణ సాధించగా, జే పునీష్ రెడ్డి, జే పుష్కర్‌రెడ్డి, ఎండీ అయాన్ రజతాలను వశం చేసుకున్నారు. జోష్విత, కే హేమంత్ కాంస్యాలను సాధించారని హరినాథ్ వివరించారు.



బోల్తాకొట్టిన ఆటోలో నుంచి బయటపడిన గాయపడ్డ కూలీలు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

- పది మందికి స్వల్పగాయాలు

పామర్రు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పామర్రు- విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలవడంతోపాటు మరో 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి. గూడూరు మండలం మల్లవోలు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ఆటోలో పనుల నిమిత్తం మండల పరిధిలోని కనుమూరు గ్రామానికి వసున్నారు. అలా వస్తు న్న ఆటో కురుమద్దాలి ఫ్లై ఓవర్ వంతెన సమీపిస్తున్న సమయంలో టైర్ పేలడంతో ఆటో బోల్తాకొట్టింది. దాంతో దీంతో తీవ్రగాయాలపాలైన ముగ్గురిని 108 అంబులెన్స్ ద్వారా బందరు ప్రభుత్వాసుపత్రికి చికిత్సకు తరలించారు. పేర్లు, వివరాలు వెల్లడి కాలేదు. కేసు ఎస్సై సీహెచ్ అనినాష్ దర్యాప్తు చేస్తున్నారు.

మార్కెట్లో గోల్డ్ మాఫియా డాన్!

- ఇతర ప్రాంతాల నుంచి అనధికారికంగా బంగారం తరలింపు
- వైసీపీ ప్రభుత్వంలో జోరుగా దొంగ బంగారం వ్యాపారం
- పలువురి నెత్తిన టోపీ.. డబ్బులిస్తానని హోటల్‌కు రమ్మని పరార్

వన్‌టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వాణిజ్య వ్యాపార కేంద్రమైన విజయవాడ వన్‌టౌన్‌లో బంగారం వర్క్‌షాపు నిర్వహిస్తున్న ఓ వ్యాపారి గోల్డ్ మాఫియా డాన్‌గా అవతారం ఎత్తాడు. బంగారం వ్యాపారులకు తక్కువ ధరకు బంగారం బిస్కెట్లు అమ్ముతానని మాయమాటలు చెప్పి మోసగించటంతో బాధితులు లబోదిబోమంటున్నారు. బాధితులకు డబ్బులిస్తామని కాలయాపన చేస్తూ కనిపించకుండా తిరగటంతో పలువురు రహస్యంగా క్రైం పోలీసులను ఆశ్రయించినట్టు తెలుస్తుంది. అక్కడి అధికారుల్లో కొందరు పరిచయం ఉండటంతో ఎలాంటి చర్యలు తీసుకోకుండా సెటిల్ చేసుకోమంటూ సూచనలిస్తున్నట్టు తెలుస్తోంది. కండ్రిక ప్రాంతానికి చెందిన 'ఆర్‌కే' అనే వ్యక్తి సుమారు 15ఏళ్ల క్రితం వన్‌టౌన్ మార్వాడీ వీధిలో బంగారం వ్యాపారి వద్ద గుమస్తాగా పనిచేశాడు. అనంతర కాలంలో ఆ వ్యాపారి వ్యాపారాన్ని ఆపేయడంతో అక్కడ పనిచేసిన ఆర్‌కే మాత్రం వన్‌టౌన్‌లో బంగారు ఆభరణాల వర్క్‌షాపును ప్రారంభించాడు. బంగారం బిస్కెట్లను ఇతర ప్రాంతాల నుంచి రహస్యంగా తెచ్చి పలువురు వ్యాపారులకు అమ్మటం ప్రారంభించాడు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ట్యాక్స్‌లను ఎగ్గొట్టి రోజుకు నాలుగైదు బిస్కెట్లు అమ్ముతూ బిస్కెట్‌పై రూ.60 నుంచి రూ.70వేల వరకు సంపాదిస్తున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. వన్‌టౌన్‌లో మరో మూడు వర్క్‌షాపులు, రాధానగర్‌లో రూ.కోట్ల విలువైన రెండు బిల్డింగ్‌లను కొనుగోలు చేశాడు. ఈ ఏడాదిలో ఓ నేరస్థుడిని క్రైం పోలీసులు పట్టుకోగా, దొంగిలించిన బంగారాన్ని ఆర్‌కే అనే వ్యాపారికి అమ్మినట్టు విచారణలో బయటపడినట్టు సమాచారం. వైసీపీ ప్రభుత్వంలో ఓ మాజీ మంత్రికి ముఖ్య అనుచరుడిగా ఉంటూ అడ్డగోలుగా వ్యాపారం చేసిన ఈ డాన్ తనపై పోలీసు నిఘా ఉంటుందనే జాగ్రత్తతో ఓ అధికార పార్టీలోకి జంప్ అవ్వాలని ప్రయత్నించగా ఇతడి గురించి తెలుసుకున్న పార్టీ నేతలు చివాట్లు పెట్టి మళ్లీ కనిపించొద్దంటూ హెచ్చరించటంతో ఉత్తరాంధ్రలోని ఓ ఎంపీని, ఎమ్మెల్యేను కలిసి అధికార పార్టీలోకి రావటానికి ప్రయత్నాలు చేసినట్టు తెలుస్తోంది. ఈ డాన్ ఆగడాలతో తమ వ్యాపారం తగ్గిపోతోందని వ్యాపారులు ఆరోపిస్తున్నారు.

సీసీ రోడ్డుపై మరో సీసీ రోడ్డు

- కృష్ణా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు .. అధికారులపై ఆగ్రహం.. విచారణకు ఆదేశం

తోట్లవల్లూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అధ్వాన్న రోడ్లను వదిలేసి చక్కగా ఉన్న రోడ్లపైనే పై పూతగా మళ్లీ రోడ్లు నిర్మిస్తున్న వైఖరిపై గరికపర్రుకు చెందిన రైతు మైనేని తారాచంద్ సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మండలంలోని గరికపర్రు శివారు వేణుగోపాలపురంలో సూరపనేని బాపయ్య ఇంటి నుంచి సూరపనేని వెంకట కృష్ణయ్య ఇంటి వరకు 2017లో రూ 3.50 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మించారని, ఈ రోడ్డు ఎక్కడా చెక్కు చెదరకుండా ఉందని, ఇదేరోడ్డుపై తాజాగా ఉపాధిహామీ నిధులు రూ.7.50 లక్షలు కేటాయించి ఆదివారం సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టారని తారాచంద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి భర్త కాంట్రాక్టరుగా మారి ఈ రోడ్డు నిర్మిస్తూ నిధులను దుర్వినియోగం చేస్తున్నాడన్నారు. గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఏరియాల్లో ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచని రోడ్లున్నాయని, వాటిని విస్మరించి మంచిగా ఉన్న రోడ్డుపైనే మరో రోడ్డు వేయటం వెనుక అవినీతి దాగుందని తెలిపారు. ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్ బాలాజీ ఉన్నతాధికారులను తక్షణమే పిలిచి ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు. నిధుల కొరతను ఎదుర్కొంటున్న తరుణంలో రోడ్డుపై రోడ్డు ఎలా వేయిస్తారని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు ఆయన తెలిపారు.



బాగున్న సీసీరోడ్డుపై కొత్తగా మరో సీసీ రోడ్డు నిర్మిస్తున్న కార్మికులు

నవ ఆవిష్కరణలకు వేదిక పాలీటెక్ ఫెస్ట్

రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ జేడీ పద్మారావు



విద్యార్థుల ఆవిష్కరణలను పరిశీలిస్తున్న పద్మారావు

కృష్ణలంక, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నవ ఆవిష్కరణలకు పాలీటెక్ ఫెస్ట్ ఓ గొప్ప వేదికని, యువ మెదళ్ల నుంచి వచ్చిన కొత్త ఆలోచనలకు ప్రతిరూపంగా విద్యార్థుల ప్రాజెక్టులున్నాయని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ జేడీ వి.పద్మారావు అన్నారు. సోమవారం విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రీజనల్ పాలీటెక్ ఫెస్ట్-2024ను పద్మారావు, ఎస్‌బీటీఈటీ కార్యదర్శి జీవీ రామచంద్రరావు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ రీజనల్ పాలీటెక్ ఫెస్ట్‌లో ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని 5 ప్రభుత్వ, 10 ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు 129 ప్రాజెక్టులను ప్రదర్శనకు ఉంచినట్టు తెలిపారు. మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కొత్త ఆలోచనలకు ఆచరణ రూపమిచ్చి ప్రాజెక్టులను రూపొందించడం అభినందనీయమన్నారు. 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయసారథి, వివిధ విభాగాధిపతులు, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏషియన్ రోలర్ స్కేటింగ్‌కు సహకరిస్తాం

- శాప్ చైర్మన్ రవినాయుడు హామీ



వినతిపత్రం అందుకుంటున్న శాప్ చైర్మన్ రవినాయుడు, గిరిషా

విజయవాడ స్పోర్ట్స్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 2027 సెప్టెంబర్‌లో జరిగే 21వ ఏషియన్ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌కు శాప్ నుంచి సహాయ సహకారాలను అందిస్తామని చైర్మన్ అనిమిని రవినాయుడు, ఎండీ పీఎస్ గిరిషా హామీ ఇచ్చారు. ఈ చాంపియన్‌షిప్‌ను భారత్‌కు ఎలాట్ చేయగా, రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ తన సమ్మతిని తెలిపింది. శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ ఇలాంటి అంతర్జాతీయ క్రీడా ఈవెంట్‌ను రాష్ట్రానికి కేటాయించడం ఆనందంగా ఉందని, దీనికి కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ సెక్రటరీ థామస్‌ను సత్కరించారు. టోర్నీలో 11 విభాగాల్లో 42 దేశాలకు పైగా 3000 మంది ప్రపంచస్థాయి స్కేటింగ్ క్రీడాకారులు జూనియర్, సీనియర్ ఏజ్ కేటగిరిలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ టోర్నీని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు చంద్రబాబు సహకారంతో ముందుకెళ్తామన్నారు.



ఉల్లాసంగా ఉత్సాహంగా..

- సిద్ధార్థలో ఘనంగా ఫెట్

లబ్బీపేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లోని వ్యాపార, నైపుణ్యతా విలువలు వెలికి తీయడానికి ఇలాంటి ఫెట్‌లు దోహదం చేస్తాయని ఆంధ్రప్రదేశ్ క్రాఫ్ట్ కౌన్సిల్ చైర్ పర్సన్ సూరెడ్డి రంజన అన్నారు. సిద్ధార్థ మహిళా కళాశాలలో ఫెట్-2024 సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల మాజీ డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కళాశాల 30 ఏళ్లుగా ఈ ఫెట్‌ను ఘనంగా నిర్వహిస్తోందని, విద్యార్థులెంతో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తారన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కల్పన, స్పెషల్ ఆఫీసర్ ఆర్.మాధవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	104, 112, 123
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210

నెక్ కోడిగుడ్ల ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.625

దుర్గగుడి కళావేదిక పై కూచిపూడి నాట్యం

వన్‌టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): దుర్గగుడి కళావేదిక పై మంగళగిరి మండలం, తాడేపల్లికి చెందిన ఉమామహేశ్వర కళాక్షేత్రం నాట్యాచార్యులు కందికట్ల వాసుదేవరావుతో కూడిన ఆరుగురు బృందం సోమవారం కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చింది. బిందు యోషిత, హర్షిణి, సుప్రియ రెడ్డి, చైత్రిక, గీతిక తదితరులు 11 కీర్తనలకు కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను రంజింపచేశారు. డిప్యూటీ ఈవో రత్నరాజు కళాకారులను అభినందించి, సర్టిఫికెట్లు, ప్రసాదాన్ని అందజేశారు.



కూచిపూడి నృత్యం ప్రదర్శిస్తున్న కళాకారులు

మీ కోసం

మీ సమీపంలోని స్థానిక సమస్యలను పరిష్కరించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా?
అయితే ఆ సమస్యను ఒక ఫొటో తీసి చిన్న క్యాప్షన్‌తో మాకు పంపండి. దానిని పరిష్కరించేలా ఆంధ్రజ్యోతి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుంది.
మీరు పంపే సమస్య వ్యక్తిగతమైనది కాకూడదు.
పది మందికి, మీ ప్రాంత వాసులందరికీ సమస్య అయి ఉండాలి.
మీరు పంపాల్సిన వాట్సప్ నెంబరు
9985411602
సమయం : ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు పంపాలి

ప్రజాసమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని అందించండి

● నగర కమిషనర్ ధ్యానచంద్ర

సత్యనారాయణపురం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రతి సమస్య పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పని చేస్తోందని నగర కమిషనర్ ధ్యానచంద్ర స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సోమవారం సర్కిల్ టూ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వయంగా స్వీకరించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ప్రతీ సమస్యను ఆయా శాఖాధిపతులే ఫీల్డ్‌లోకి వెళ్లి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమస్యలు తిరిగి పురావృతం కాకుండా అధికారులు శాశ్వత పరిష్కారం చేయాలన్నారు. సర్కిల్ టూ కార్యాలయంలో ఆరు ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ 2 ప్రభుదాస్, డిప్యూటీ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్ బాబు, ఇన్‌చార్జి ఏఈ 2 ప్రభాకర్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్‌ఆఫీసర్ డా. రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నవంబరు జీతాలివ్వండి

మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) నగర కమిటీ ఆధ్వర్యంలో శానిటేషన్, మలేరియా, వాటర్, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, వెహికల్ డిపో, పార్కు, స్ట్రీట్ లైట్, టౌన్ ప్లానింగ్ కార్మికులందరికీ నవంబరు జీతాలు ఇవ్వాలని కమిషనర్‌కు నగర అధ్యక్షుడు ఎస్. జ్యోతిబస్, కోశాధికారి డి. స్టీఫెన్ బాబు వినతి పత్రం అందజేశారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ధ్యానచంద్ర

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సత్యనారాయణపురం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ముత్యాలంపాడు సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ రామలింగేశ్వరపేట ఫీడర్ లైన్‌లో మంగళవారం ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజనీరు పి. రవీంద్రబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్, లెవన్‌కేవీ లైన్లు మరమ్మతుల కారణంగా రామలింగేశ్వరపేట మెయిన్‌రోడ్డు, అయోధ్యటవర్స్, రామలింగేశ్వరపేట జీరో లైన్ నుంచి 7వ లైన్, శాంతినగర్ జీరో నుంచి 2లైన్ వరకూ, బసవతారక నగర్ డొంకరోడ్డు, లోటస్ సెక్టార్ 4, లోటస్ హెచ్‌ఆర్బీ 1బ్లాక్ నుంచి 5వ బ్లాక్ వరకూ సెక్టార్ 5లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

విజయవంతంగా ప్రదర్శింపబడుచున్నది
at NAVRANG A/c



(తెలుగు) రోజూ 4 ఆటలు
11:30 AM, 2:45 PM, 6:30PM, 9:45 PM
శివకార్తికేయన్, సాయి పల్లవి నటించిన బ్లాక్ బస్టర్ హిట్ మూవీ
ADVANCE BOOKING OPEN ONLINE " BOOK MY SHOW"

నేడే చూడండి
అప్సర సినిమా



రోజూ 4 ఆటలు:
11:00AM, 2-40PM, 6-20PM, 10-00PM
www.justickets.in
www.bookmyshow.com

ఈనెల 13న బ్రహ్మాండమైన విడుదల



స్వర్ణ కాంప్లెక్స్	- విజయవాడ
ఎల్ఈపిఎల్ ఐనాక్స్	- విజయవాడ
పివిఆర్ సినిమాస్	- విజయవాడ
బాలాజి	- గుడివాడ
పినీయర్ సినిమాస్	- మచిలీపట్నం

9866010970

ఎన్ఆర్ఐలో అధ్యాపక నైపుణ్యాభివృద్ధి సదస్సు

విజయవాడ కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సోమవారం ఏఐసీటీఈ అటల్ ప్రాయోజిత అధునాతన స్థాయి అధ్యాపక నైపుణ్యాభివృద్ధి సదస్సు జరిగింది. ఈ సదస్సులో కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్.వెంకట్రావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యుత్ వాహనాల వినియోగం మరింత పెరుగుతుందని దానికి తగినట్లుగా అధ్యాపకులు విద్యుత్ వాహనాలపై మరింత పరిశోధన చేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.నాగభాస్కర్ మాట్లాడుతూ విద్యుత్ వాహనాల పనితీరును మరింత అభివృద్ధి పరిచేలా అధ్యాపకులు తగు పరిశోధన చేసి పేటెంట్స్ పొందాలని సూచించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పి.శంకర్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాలలో పవర్ ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఎలా ఉపయోగించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి అండ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, సదస్సు కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.సాంబశివరావు ఈఈఈ అధ్యాపకులు, వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ వెంకట్రావు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

చిట్టినగర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలని, కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం చిట్టినగర్ సర్కిల్-1 కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజాలు మాట్లాడుతూ నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగంలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు సకాలంలో జీతాలు అందక అప్పులు తెచ్చుకొని జీవిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇష్టానుసారం హామీలు ఇస్తున్నా పాలకులు వాటిని అమలు చేయటంలో మాత్రం కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం సర్కిల్-1 జోనల్ కమిషనర్ కీర్తనకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కార్మికుల నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు జక్కి జేమ్స్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్, నాయకులు కొండా వెంకటేశ్వర్లు, రమణ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కార్మికులు, యూనియన్ నాయకులు

రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయండి : కమిషనర్



సూచనలిస్తున్న నగర కమిషనర్ ధ్యానచంద్ర

వన్‌టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక కెనాల్ రోడ్డులో పైపులు ఏర్పాటు నిమిత్తం తవ్విన రోడ్డును త్వరగా పూర్తిచేసి భవానీ దీక్షల విరమణకు దుర్గగుడికి వచ్చే భవానీలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పర్యటనలో భాగంగా ఆయన 37, 54, 55 డివిజన్లలో పర్యటించారు. తొలుత 37వ డివిజన్ పరిధి కెనాల్ రోడ్డులో పర్యటించిన ఆయన తవ్విన రోడ్లను పరిశీలించారు. తవ్విన రోడ్డును త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. మెయిన్ బజార్ వద్ద జరుగుతున్న ఎల్‌అండ్‌టీ నిర్మాణ పనులను కాశేశ్వరరావు మార్కెట్ వద్ద త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 55వ డివిజన్‌లో జరిగే సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కమిషనర్ క్యూరింగ్ కోసం తీసుకునే చర్యలను పటిష్టంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తదుపరి నైజాం గేటు వద్ద అవుట్ ఫాల్ డ్రెయిన్‌లో జరిగే డీసిల్టింగ్ పనులను పరిశీలించారు. కమిషనర్ వెంట చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్, ఇన్‌చార్జి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు కల్మాబేగం ఎంపిక

వన్‌టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): టర్కీలోని ఎస్ఐఐఆర్‌టీ యూనివర్సిటీ, తమిళనాడు పెరంబదూరులోని ధనలక్ష్మీ యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సుకు కేబీఎన్ కళాశాల గణిత విభాగాధిపతి పఠాన్ కల్మాబేగం ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తెలిపారు. ఈనెల 13, 14 తేదీల్లో చెన్నైలో జరుగనున్న సదస్సులో ఆమె పబ్లి లాజిక్ అండ్ కాగ్నేటివ్ క్యూ టింగ్, ఎ.సింథటిక్ అప్రోచ్ టు ఇంటెలిజెంట్ సి స్టమ్స్ అనే అంశంపై తన పరిశోధన పత్రాన్ని సమర్పిస్తారని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్య సభ్యులు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ, పి.ఎల్.రమేష్ ఆమెను అభినందించారు.



పఠాన్ కల్మా బేగం



కళాకారులను అభినందిస్తున్న పీవీఎస్ఎన్ శర్మ, విజయ కుమార్

అన్నవితరణ, స్వర్ణతాపడానికి విరాళాలు

వన్‌టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తిరుపతి బాలాజీనగర్‌కు చెందిన ఎం. సుబ్రహ్మణ్యం రెడ్డి, కుసుమాంబలు సోమవారం తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసి అన్నవితరణ నిమిత్తం అధికారులను కలిసి రూ.1,15,000లు విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. అలాగే ఆలయంలో జరిగే స్వర్ణం తాపడం పనుల నిమిత్తం మరో రూ.2,00,000లు విరాళాన్ని చెక్కు రూపంలో అందచేశారు. అమ్మవారి దర్శనానంతరం వీరికి ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం, వేద పండితులు ఆశీస్సులు అందజేశారు.

● విశాఖపట్నం, కృష్ణానగర్, మహారాణిపేటకు చెందిన ములగడ వాణి జానకి లక్ష్మి సోమవారం ఆలయానికి విచ్చేసి అన్నవితరణ నిమిత్తం ఆలయ డిప్యూటీ ఈ.ఓ రత్నరాజును కలిసి రూ.1,00,116లు విరాళాన్ని చెక్కు రూపంలో అందచేశారు. అమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేశారు. వేద పండితులు ఆశీస్సులు అందచేశారు.



దాతలకు చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారులు

అలరించిన ఘంటసాల పాటలు

విజయవాడ కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : శ్రీ ఘంటసాల సంగీత కళా సమితి అధ్వర్యంలో గాన గంధర్వ శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 102వ జయంతి వేడుకలు గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.కృష్ణమాచార్యులు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు, సాహితీవేత్త స్వర్ణ మంగళంపల్లి, శాస్త్రీయ, లలిత, సినీ గాయనిలకు ఘంటసాల అవార్డు-2024 బహూకరించారు. నారుమంచి శ్రీనివాసమూర్తి(డ్రమ్స్ వాయిద్యకారులు), రాజగోపాలచారి, (తబలా వాయిద్యకారులు)లకు ఆత్మీయ సత్కారం చేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా జరిగిన సినీ సంగీత విభావరిలో స్వర్ణ, దుర్గా సౌజన్య, పద్మజ, స్వాతి, పీవీఎస్ఎన్ శర్మ, పి.విజయ కుమార్, శ్రీహరి, కేవై ప్రసాద్, పవన్‌కుమార్, ప్రసాదరెడ్డిలు ఆలపించిన ఘంటసాల పాటలు ఆహూతులను ఆద్యంతం అలరించాయి.

ముంపు బాధితులకు నష్టపరిహారం అందించండి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాబూ రావు

అజిత్‌సింగ్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : బుడమేరు వరద ముంపు బాధితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించాలని కోరుతూ సీపీఎం నేతలు సోమవారం పైపులరోడ్డు సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబూ రావు మాట్లాడుతూ బుడమేరు వరదలు వచ్చి 100 రోజులు పూర్తికావస్తున్నా నేటికి ప్రజలకు పూర్తి స్థాయిలో వరద సహా యం అందలేదని విమర్శించారు. వరద సహాయం అందిం చడంలో ఎన్డీయే ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వరద సహాయం కోసం అనేక బాధిత కుటుంబాలు నేటికి కలెక్టర్, ఎమ్మార్వో, సచివాలయాల చుట్టూ తిరుగుతున్నా ప్రభుత్వం కనికరించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వం వరద సహాయం అందని బాధితులందరికి నష్ట పరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. నేతలు కె. దుర్గారావు, రమణారావు పాల్గొన్నారు.



ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న బాబూరావు



కేక్ కట్ చేస్తున్న బొండా సిద్దార్థ

బొండా సిద్ధార్థ జన్మదిన వేడుకలు

పాయకాపురం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తనయుడు బొండా సిద్ధార్థ జన్మదిన వేడుకలు మొగల్రాజపురంలోని ఆయన నివాసంలో సోమవారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని పలువురు టీడీపీ నేతలు కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు ఘంటా కృష్ణమోహన్, కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, 21వ డివిజన్లలోని టీడీపీ నేతలు పాల్గొన్నారు.

పరిధి దాటి వ్యాపారాలు చేయొద్దు

● త్రీ టౌన్ ట్రాఫిక్ సీఐ కిషోర్‌బాబు

పాత రాజరాజేశ్వరిపేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రోడ్లపై పరిధులు దాటి వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవని త్రీ టౌన్ ట్రాఫిక్ కిషోర్‌బాబు హెచ్చరించారు. కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్, ఎర్రకట్ట రోడ్డు ప్రభాస్ కాలేజీ రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు జరుగుతుండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతుండటంతో వీఎంసీ అధికారులు పలుమార్లు ఆక్రమణలను తొలగించారు. అయినా వ్యాపారులు రోడ్లపైనే వ్యాపారాలు కొనసాగిస్తుండటంతో వాహన చోదకులకు ఇబ్బందిగా మారింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి సైడ్ డ్రెయిన్లను దాటి రోడ్లపైకి రావద్దని, హద్దులు దాటి రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ కిషోర్‌బాబు హెచ్చరించారు.



వ్యాపారులతో మాట్లాడుతున్న సీఐ కిషోర్‌బాబు

బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు

సత్యనారాయణపురం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై సోమవారం సత్యనారాయణపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం పూర్ణనందపేటలో ఉంటున్న మహిళకు ఇద్దరు కుమార్తెలు. ఆమె ఉదయం పనికి వెళ్లి రాత్రి 9.30కు వస్తుంది. ఆదివారం ఆమె పని నుంచి ఇంటికి వచ్చేసరికి చిన్న కుమార్తె(11)కనిపించలేదు. చుట్టుప్రక్కల వెతుకుతుండగా పక్కనే ఉంటున్న కల్యాణ్ ఇంటి నుంచి బాలిక బయటకు వచ్చింది. బాలికను వివరాలు అడగగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో కార్తీక్ తనను బలవంతంగా లాక్కెళ్లి తనతో అసభ్యంగా ప్రవర్తించాడని చెప్పింది. బాలిక తల్లి జరిగిన సంఘటనపైన సత్యనారాయణపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని కార్తీక్‌పై పోక్సో చట్టం కింద కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వీనులవిందుగా రామస్వామి వాయులీన కచేరీ

విజయవాడ కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గాయక సార్వభౌమ సంగీత పరిషత్ సంస్థ, స్వరఝరి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పారుపల్లి రామకృష్ణయ్య పంతులు 141 జయంతి ఉత్సవాలలో భాగంగా ఐదో రోజు సోమవారం సత్యనారాయణపురం శివరామకృష్ణ క్షేత్రంలో వాయులీన విద్వాంసులు అన్నవరం రామస్వామి వాయులీన కచేరీ జరిగింది. ఈ కచేరీలో పెరవలి నందకుమార్ గుంటూరు-జతవాద్యం సహకారంతో పారుపల్లి సుబ్బారాయ ఫల్గున్-మృదంగంతో, హరిబాబు ఘటం వాయిద్యంతో సహకారం అందించారు. కార్యక్రమాన్ని మోదుమూడి సుధాకర్, అంజనాదేవిలు పర్యవేక్షించారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

బంగారం కొనబడును, బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర: 83338 33368
AJB -225408

WANTED

విజయవాడ మెట్రోపాలిటన్ హోటల్ వారికి స్టాఫ్ కావలెను. ఎలక్ట్రీషియన్, ప్లంబర్, సెక్యూరిటీ గార్డ్స్, హెచ్.కె. సూపర్ వైజర్, హౌస్ కీపింగ్ బాయ్స్, వెయిటర్స్, ఆకర్షణీయమైన జీతం. సంప్ర : 7288 88 5598
AJB -1051

Only for Retires : ప్రముఖ MNC లో వర్క్ ఫ్రం హోమ్ కొరకు ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్, స్టేట్, సెంట్రల్ బ్యాంకర్స్, టీచర్స్, VRS, Ex. సర్వీస్‌మెన్ కావలెను. ఏజ్ 50-75, SAL + PF + ESI కలవు. సంప్ర : 63045 72665
AJB -1052

PLOT FOR SALE

450 ఎకరాల వెంచర్ నందు 11 సెంట్లు భూమి కేవలం రూ. 5,00,000/- మాత్రమే స్పాట్ రి. అవకాడో ఫ్రూట్స్‌పై ప్రతి సం.లక్షల్లో ఆదాయం. విజయవాడ నుండి గంట ప్రయాణం. సంప్ర: 83175 28192.
AJG-9638

FLAT FOR SALE

తాడేపల్లిలో ఫ్లోర్‌కి 2 ఫ్లాట్స్ చొప్పున నిర్మించిన 3 BHK & 4 BHK (4272 Sft.) లగ్జరి ఫ్లాట్స్ ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్ 2 కార్‌పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 92464 95388
AJB -389

TO-LET COMMERCIAL

N.T.R. కాలనీ మహానాడు రోడ్డు నందు కాకతీయ జ్యువెల్ కాంప్లెక్స్ నందు 4250 చ.అడుగులు మొత్తంగా గానీ లేక సగముగా గానీ షాపింగ్ కాంప్లెక్స్‌లకు, షోరూమ్‌లకు, బ్యాంకులకు, సూపర్‌మార్కెట్‌లకు అద్దెకు ఇవ్వబడును. సెల్ : 92464 78333 ని సంప్రదించగలరు.
AJB - 225264

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నిర్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ.290/- కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868,
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733,
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు
ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166
పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777,
వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240,
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09286, 99854 85777, 99854 11733

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	104,112, 123
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.625

సైనిక సంఘం సహాయ నిధికి విరాళం



విరాళం అందజేస్తున్న సౌమ్య

నందిగామ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): దేశ రక్షణ కోసం సరిహద్దులలో కాపలా కాస్తున్న సైనిక సోదరుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కోరారు. సోమవారం మాజీ సైనిక సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన సైనిక సంఘం సహాయ నిధి విరాళాల సేకరణకు విప్ తన వంతు సహకారం అందించారు. మాజీ సైనిక సంఘం నాయకులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఒకటే మోత .. ప్రయాణికుల వెతలు

● కాలం చెల్లిన బస్సుల్లో కర్ణ కఠోర శబ్దం ● పాసింజర్లు లేక వెలవెలబోతున్న డొక్కు బస్సులు

ఈ బస్సు ఎందుకెక్కాంరా దేవుడా.. అని ప్రయాణికులు పెట్టే మొర దేవుడికే ఎరుక. (కాలం చెల్లిన) బస్సులో ప్రయాణం చేసే ప్రయాణికులు నానావస్థలు పడాల్సి వస్తోంది.

(ఆంధ్రజ్యోతి- ఇబ్రహీంపట్నం): ఒకటే మోత.. కర్ణ కఠోర శబ్దం.. గమ్య స్థానం ఎప్పుడు వస్తోందా. ఈ బస్సు ఎందుకెక్కాంరా దేవుడా.. అని ప్రయాణికులు పెట్టే మొర దేవుడికే ఎరుక. మైలవరం - విజయవాడ మధ్య తిప్పే సర్వీసు నంబరు 350 నంబరు (కాలం చెల్లిన) బస్సులో ప్రయాణం చేసే ప్రయాణికులు నానావస్థలు పడాల్సి వస్తోంది. ఇబ్రహీంపట్నం డిపోలో 15 ఏళ్లకు పైగా తిరిగి కాలం చెల్లిన బస్సులు 40 వరకు ఉన్నాయి. వాటిని 350 ప్యాసింజర్ సర్వీసులను తిప్పుతున్నారు. ఎక్స్‌ప్రెస్‌లో అయితే చార్జీ అధికమని ప్యాసింజర్ ఎక్కుతున్న ప్రయాణికులకు ఎప్పుడు దిగిపోదామా అనేలా శబ్దం వస్తున్నాయి. గులకరాళ్లు డబ్బాలో పోసి మోగిస్తే ఎలా ఉంటుందో అలా ఈబస్సుల్లో శబ్దం వస్తోంది. బస్సుల్లో ఎప్పుడు ఏ పార్టు ఊడి కింద పడుతుందోనని ప్రయాణికులు హడలిపోయేలా ఉన్నాయి. ఒక్కసారి ఎక్కిన ప్యాసింజర్లు మరో మారు ఈ రూట్‌లో తిప్పుతున్న ఇలాంటి బస్సులను ఎక్కడం లేదు. దీంతో అవి ప్యాసింజర్లు లేక వెలవెలబోతున్నాయి. కొంద రు ప్యాసింజర్లు బస్సయినా అదే చార్జీ, ఆటో అయినా అదే చార్జీ పైగా ఎలాంటి మోత లేకుండా వెళ్లవచ్చని ఆటోలను ఆశ్రయిస్తున్నారు. దీంతో ఆర్టీసీ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు ఖండన దశలో ఉన్న బస్సులను ఈరూట్‌లో తిప్పడం మానేసి కొత్త బస్సులను తిప్పాలని పలువురు కోరుతున్నారు.



ప్రయాణికులు లేక వెలవెలబోతున్న బస్సు



కాలం చెల్లిన 350 బస్సు

అమ్మో ఆ బస్సులా..



350 ప్యాసింజర్ బస్సుల్లో ప్రయాణం అంటేనే భయపడే పరిస్థితి తీసుకొచ్చారు. కుటుంబ సభ్యులు అమ్మో ఆబస్సా మేం ఎక్కమంటున్నారు. ఒకటే మోత పైగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయంతో ప్రయాణం చేయలేపోతున్నాం.

కామెళ్ల చంటిబాబు (ప్రయాణికుడు)

కొత్త బస్సుల ఏర్పాటు అనివార్యం



కాలం చెల్లిన బస్సులు నడపడం వల్ల ఏం ప్రయాజనం. ఆర్టీసీ ఆయిల్ దండగ తప్ప. వాటి స్థానంలో కొత్త బస్సులను నడిపితే ఆర్టీసీ ఆదాయం పెగుతుంది. ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తుంది.

పర్సా రామయ్య (ప్రయాణికుడు)

కొత్త బస్సులు వచ్చేస్తున్నాయ్

మరో 45 రోజుల్లో డిపోకు కొత్త బస్సులు వస్తాయి. చిత్తూరు నుంచి వచ్చిన ఆరు బస్సులను ఈరూట్‌లోనే నడుపుతున్నాం. ఈనెల 30 బస్సులు స్క్రాబ్ కింద వెళ్లిపోతున్నాయి.ప్రయాణికులకు మంచి బస్సులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

వేణు , డిపో మేనేజరు

కేసు కొట్టివేత

తిరువూరు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): టీడీపీ నాయకులపై పెట్టిన ధర్నాకేసును కొట్టివేస్తూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి మోతిలాల్ సోమవారం తీర్పు చెప్పినట్టు న్యాయవాది కొత్తపల్లి ఆనంద్‌స్వరూప్ తెలిపారు. న్యాయవాది తెలిపిన వివరాల ప్రకారం గుంటూరులో చోటుచేసుకున్న రమ్య హ త్య కేసులో నింధితుల్ని కఠినంగా శిక్షించాలని డి మాండ్‌తో ఏ.కొండూరులో 2021 సెప్టెంబరు 4న అప్పటి టీడీపీ ఇన్‌చార్జి శావల దేవదత్‌తో పాటుగా మరో 9 మందిపై ఎ.కొండూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో వాదనలు పూర్తయిన తదుపరి కేసు కొట్టివేస్తూ జడ్జీ తీర్పు చేప్పినట్టు న్యాయవాది తెలిపారు.

నేడు రేషన్ షాపుల భర్తీకై పరీక్ష

తిరువూరు: డివిజన్ పరిధిలో రేషన్ షాపుల భర్తీకై దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రాతపరీక్ష మంగళవారం నిర్వహిస్తున్నట్టు ఆర్డీవో కె.మాధురి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జెడ్పీ బాలికోన్నతపాఠశాలలో ఉదయం గం.10.30 లకు నిర్వహించనున్నామన్నారు.

దివ్యాంగులకు స్వీట్లు పంపిణీ


జగ్గయ్యపేట: ప్రత్యేక అవసరాల విద్యార్థుల పాఠశాల భవిత సెంటర్‌లో సోమవారం పట్టణ ఫోటోగ్రాఫర్ బేతు రంగా సతీమణి లక్ష్మీ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక అవసరాల విద్యార్థులకు నేతి మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రంగా దంపతులతో పాటు టీచర్ ఉదయలక్ష్మీ, బేబి బేతు వేదశ్రీలు పాల్గొ న్నారు.

ఎన్టీటీపీసీ కూలింగ్ కెనాల్లో పడి ఒకరు మృతి

ఇబ్రహీంపట్నం,: ఎన్టీటీపీఎస్ కూలింగ్ కెనాల్ స్టేజ్ - 1 గేట్ వద్ద సుమారు 55 ఏళ్ల వయస్సు ఉన్న ఓ గుర్తు తెలియని మృతదేహాన్ని సోమవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 5.5 అడుగుల ఎత్తు, చామనచాయ రంగులో ఉన్న ఆవ్యక్తి ఎవరూ తెలయ రాలేదని సీఐ చంద్రశేఖర్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలం

జగ్గయ్యపేట: పట్టణంలో లయన్స్ కమ్యూనిటీ హాలు పక్కన స్థలాన్ని కాపు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఇప్పించాలని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యను సోమవారం వీఎం రంగా సేవాసమితి సభ్యులు వినతిపత్రం అందచేశారు. కౌన్సెలర్ వట్టెం మనోహర్, శివ, న్యాయవాది పి.శ్రీనివాసరావు, శ్రీహరిలు పాల్గొన్నారు.





ఈనెల 13న బ్రహ్మాండమైన విడుదల



స్వర్ణ కాంప్లెక్స్	- విజయవాడ
ఎల్ఇపిఎల్ ఐనాక్స్	- విజయవాడ
పిఆర్ సినిమాస్	- విజయవాడ
బాలాజి	- గుడివాడ
పివిఆర్ సినిమాస్	- మచిలీపట్నం

9866010970

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఏసీపీ



గులాబీ అందిస్తున్న ఏసీపీ తిలక్

జగ్గయ్యపేటరూరల్, డిశంబరు 9(ఆంధ్ర జ్యోతి): ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, ఆటో డ్రైవర్‌లు యూనీఫాం ధరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే అపరాధ రుసుముతో పాటు కేసులు నమోదు చేస్తామని ఏసీపీ తిలక్ తెలిపారు. సోమవారం చిల్లకల్లు పోలీస్ స్టేషన్ తనిఖీకి వచ్చిన ఆయన సీఐ వెంకటేశ్వర రావు, ఎస్ఐ తోట సూర్య శ్రీనివాస్‌తో కలిసి చిల్లకల్లు ఫ్లైఓవర్ కింద వాహనదారులకు అవగాహన కలిగించారు.

విస్సన్నపేట: విస్సన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లతో సోమవారం ఎస్సై జి.రామకృష్ణ సమావేశం నిర్వహించి ఆటో వాలాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

జగ్గయ్యపేట: పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో జగ్గయ్యపేట ఎస్సై జి.రాజు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో 21 మందికి జరిమానా విధించారు.ట్రిబుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించటం తదితర కారణాలో జరిమానాలు విధించారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



నిరసన తెలుపుతు న్న న్యాయవాదులు

జగ్గయ్యపేట, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రాక్టీస్ రెన్యూవల్ సర్టిఫికేట్ జారీకి కనీసం 5 వకాలత్‌లు వేసి ఉండాలన్న బార్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ నిర్ణయానికి నిరసనగా సోమవారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించారు. న్యాయవాదులు మాట్లాడుతూ బార్ కౌన్సిల్ నిర్ణయం అనాలోచితమన్నారు. న్యాయవాద వృత్తిలో ఉన్న వా రికి ఆత్మాభిమానాన్ని దెబ్బతీసేలా ఉందని వ్యాఖ్యానించారు. న్యాయవాదులు పాల్గొన్నారు.

తిరువూరు: బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీవోపీ విషయంతో తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. సోమవారం కోర్టువద్ద నిరసన వ్యక్తం చేశారు. న్యాయవాదులకు నష్టదాయకమైన నిర్ణయాలను కౌన్సిల్ వెనక్కు తీసుకోకపోతే, ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వాకదాని లక్ష్మీనారాయణ, గౌసుద్దీన్, న్యాయవాదులు పాల్గొన్నారు.

టీడీపీ నేతకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న ఉమామహేశ్వరరావు, సౌమ్య

చందర్లపాడు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ టీడీపీ నాయకుడు కెవి సాంబశివరావును ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, రాష్ట్ర కార్యదర్శి కోట వీరబాబులు పరామర్శించారు. సోమవారం మండలంలోని వెలది కొత్తపాలెంలో ఆయన నివాసంలో సాంబశివరావును పరామర్శించిన నేతలు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నిబద్ధత గల నేతగా పేరు తెచ్చుకున్న సాంబశివరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మేకల సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. అంతకు మందు చంద్రబాబు ప్రోగాం కమిటీ సభ్యుడు బండారు హనుమంతురావు ఆయన్ని పరామర్శించారు.

లబ్ధిదారులకు బోనస్ చెక్కులు



చెక్కులను అందిస్తున్న చలసాని ఆంజనేయులు

జగ్గయ్యపేట రూరల్, డిశంబరు 9: పాల ఉత్పత్తిదారుల ఆర్థిక అభివృద్ధికి కృష్ణా మిల్క్ యూనియన్ కృషి చేస్తోందని చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. సోమవారం చిల్లకల్లు పాల శీతలీకరణ కేంద్రంలో పాడి రైతులతో సోమవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ధరను, బోనస్‌ను పెంచామన్నారు. పశువుల ఆరోగ్యం, ఇన్సూరెన్స్, రైతులకు ఏసీటీ, కళ్యాణమస్తు, క్షీరబందు పథకాలతో పశు ఆరోగ్యానికి వైద్య శిబిరాలు, మేలు జాతి బ్రీడ్ సీమెన్, పశువుల దాణా అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ కొల్లు ఈశ్వరబాబు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలో పాడి రైతులకు బోనస్ చెక్కులను పంపిణీ చేశారు.

పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



మెటీరియల్ పంపిణీ చేస్తున్న తాతయ్య

పెనుగంచిప్రోలు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): దాతలు అందిస్తొన్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు విద్యలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ పేర్కొన్నారు. స్థానిక కేవీఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టీడీపీ ప్రముఖుడు జిల్లేపల్లి సుధీర్‌బాబు సోదరుడు సదానంద సౌజన్యంతో పదవ తరగతి విద్యార్థులకు భౌతికశాస్త్ర మెటీరియల్స్‌ను సోమవారం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ మెటీరియల్‌ను రూపొందించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరావును ఎమ్మెల్యేతోపాటు పలువురు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా సన్మానించారు. ముక్కా సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కె.జలజ, ఉపాధ్యాయులు వేగినేటి రమణ, పచ్చల సునీల్ కుమార్, రాము మాస్టర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ధ్యేయం



మాట్లాడుతున్న తహసీల్దార్ వి.రాజకుమారి

గంపలగూడెం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తునికిపాడులో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పలువురి నుంచి అర్జీలు స్వీకరించారు. తహసీల్దార్ వి.రాజకుమారి, ఆర్ఐ బద్రీ, మండల ప్రత్యేకాధికారి వీ.ఎస్.ఎన్.ఎన్ రాజు, అమరేంద్ర పాల్గొన్నారు.

వీరులపాడు: గోకరాజుపల్లి గ్రామంలో సోమవారం అధికారులు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 10 అర్జీలు వచ్చినట్టు తహసీల్దార్ హుస్సేన్ తెలిపారు. ఆర్.ఐ సంధ్యసర్పంచ్ శ్రీనివాసరావు,

నందిగామ రూరల్: రైతుల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రైతు సదస్సులను నిర్వహిస్తోందని తహసీల్దార్ సురేష్‌బాబు పేర్కొన్నారు. పెద్దవరం గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూములకు సంబంధించిన సమస్యలను దరఖాస్తు చేసుకుంటే పరిష్కరిస్తామన్నారు. ఇంటూరి సీతయ్య, చిన్నదేవి, పాల్గొన్నారు.

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE



బంగారం కొనబడును, బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర: 83338 33368

AJB -225408

FLAT FOR SALE

తాడేపల్లిలో ఫ్లోర్‌కి 2 ఫ్లాట్స్ చొప్పున నిర్మించిన 3 BHK & 4 BHK (4272 Sft.) లగ్జరీ ఫ్లాట్స్ ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్ 2 కార్‌పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 92464 95388

AJB -389

PLOT FOR SALE

450 ఎకరాల వెంచర్ నందు 11 సెంట్ల భూమి కేవలం రూ. 5,00,000/- మాత్రమే స్పాట్ రి. అవకాడో ఫ్రూట్స్‌పై ప్రతి సం.లక్షల్లో ఆదాయం. విజయవాడ నుండి గంట ప్రయాణం. సంప్ర: 83175 28192.

AJG-9638

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

GST 5%

REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT

రూ. 220/- కలర్ 30% EXTRA

మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఇరువురిపై బైండోవర్ కేసులు

విస్సన్నపేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలో సారా విక్రయిస్తూ పట్టుబడిన ఇద్దరు ముద్దాయిలపై సోమవారం బైండోవర్ కేసు నమోదు చేసినట్టు ఎక్సైజ్ ఎస్సై కృష్ణవేణి తెలిపారు. తాతకుంట్ల తండాకు చెందిన దారావతు సుశీల, పుట్రేలకు చెందిన ఉయ్యూరు వెంకట నరసమ్మలను తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్టు తెలిపారు.

పింఛన్లపై విచారణ చేయించాలి

విస్సన్నపేట: విస్సన్నపేట మండలంలో పంపిణీ చేస్తోన్న సామాజిక పింఛన్లపై పూర్తి స్థాయి విచారణ చేయించాలని సామాజిక కార్యకర్త బొట్ల శివ సత్యనారాయణ సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. అనర్హులను తొలగించి అర్హులకు అందించాలని ఆయన వినతిపత్రంలో కోరారు.

విషపురుగు కుట్టి అస్వస్థత

జగ్గయ్యపేట: పొలంలో పనిచేస్తుండగా చిల్లకల్లుకు చెందిన పంట కోటీశ్వరి (45) అనే మహిళ చేతికి విషపు పురుగు కుట్టటంతో చేతుల వాపుతో అస్వస్థతకు గురైంది. ఆమె భర్త కోటిరెడ్డి పట్టణంలో ఒక ప్రయివేట్ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకొచ్చారు. రామ్ కో సిమెంట్స్ సంస్థ అంబులెన్స్‌లో ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఆమెకు ప్రాణాపాయం లేదని చికిత్స చేస్తున్న వైద్యులు చెప్పారు.

పవిత్రోత్సవాలు

జగ్గయ్యపేట రూరల్: తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్టు అలయ ఏసీ వరప్రసాద్ పేర్కొన్నారు.

దుప్పట్ల పంపిణీ

రెడ్డిగూడెం: రంగాపురం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు ఆగిరిపల్లి తహసీల్దార్ పీవీ ప్రసాదరావు వితరణతో దుప్పట్లను రెడ్డిగూడెం ఎస్సై బి.మోహన్‌రావు సోమవారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఇండియన్ యాక్ట్ ఎవేర్‌నెస్ వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యంకి సురేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి ఎస్.రామారావు, సయ్యద్ లాల్ సాహెబ్ ప్రిన్సిపల్ తబిత, బాలు, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ టీచర్ పోస్టును భర్తీ చేయాలి



వినతిపత్రం అందిస్తున్న కమిటీ సభ్యులు

ఇబ్రహీంపట్నం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కొండపల్లి జెడ్పీ ఉన్నత (బాలికల) పాఠశాలలో ఉర్దూ టీచర్ పోస్టును తక్షణమే భర్తీ చేయాలని పేరెంట్స్ కమిటీ చైర్మన్ బాజీబి కమిటీ సభ్యులతో కలిసి సోమవారం హెచ్.ఎం పద్మలతకు వినతిపత్రం అందించారు. కొండపల్లిలోని ఎంపీపీ పాఠశాలలో 1 నుంచి 5 వరకు ఉర్దూ మీడియంలో చదివిన పిల్లలకు హైస్కూల్లో చేరగానే ఉర్దూ చెప్పే టీచర్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. చాలామంది డ్రాప్ అవుట్స్ కావాల్సి వస్తోందని వారు వినతిపత్రంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులకు తెలిపి ఉర్దూ టీచర్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఆమె వారికి హామీ ఇచ్చారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హైవే బస్టాండ్ వినియోగంలోకి తేవాలి

జగ్గయ్యపేట, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అసంపూర్ణంగా ఉన్న జగ్గయ్యపేట హైవే బస్టాండ్ పనులను వెంటనే పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని మాజీ కేడీసీసీ బ్యాంకు చైర్మన్, నియోజకవర్గ సమన్వయ కర్త తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆయన సోమవారం హైవే బస్టాండును పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కోటి రూ.20 లక్షలతో నిర్మించిన బస్టాండు వినియోగంలోకి తేకపోవటం వల్ల హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు రాత్రిపూట బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తుందని చెప్పారు. తక్షణమే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు, కౌన్సిలర్ మనోహర్, నరసింహారావు, జగదీష్, ఎల్ బద్దూ నాయక్, కే.శామ్యూల్, పి.శ్రీను పాల్గొన్నారు

బకాయిలు విడుదల చేయాలి

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న శానిటేషన్ కార్మికులకు, నైట్ వాచ్‌మన్స్‌కు 5 మాసాలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలు విడుదల చేయించాలని వారు సోమవారం ఎంఈవో పుష్పలతకు, ఎంఈవో - 2 రత్నశ్యామ్‌బాబుకు వినతిపత్రం అందించారు. సీఐటీయు మండల కార్యదర్శి ఎం.మహేష్, ఉపాధ్యాక్షుడు కుంచం రాజేశ్వరి, పి.సుజాత, ఎస్.వెంకట రమణ, ఎల్.ఈశ్వరమ్మ, లక్ష్మి, సీ.హెచ్ నయోమి, టి.అప్పమ్మ, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

విస్సన్నపేట డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలో పని చేస్తోన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎంఈవో కార్యాలయంలో యూటీఎఫ్ నాయకులు సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎ.మురళీకృష్ణ, బీ.సీ.హెచ్.వి సూర్యనారాయణ, ఈ..నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమైఖ్య అధ్యక్షురాలికి సన్మానం

చందర్లపాడు: అంకిత భావంతో పని చేసే వారికి అవకాశాలు వస్తాయని కందుల కల్పన నిరూపించారని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. ఇటీవల జిల్లా సమైఖ్య అధ్యక్షురాలిగా ఎన్నికైన కందుల కల్పనను సోమవారం చందర్లపాడులో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట వీరబాబు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, బొందల రామకృష్ణ పాల్గొన్నారు

గర్భిణులకు పోషకాహారం

నందిగామ: నందిగామ ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణులకు మున్సిపల్ కమిషనర్ రమణబాబు పౌష్టికాహారం అందజేశారు. సోమవారం పౌష్టికాహారం అందించిన కమిషనర్ గర్భిణులు ఎప్పటికప్పుడు మంచి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డీఈఈపై కౌన్సిలర్ ఫిర్యాదు

జగ్గయ్యపేట: మున్సిపల్ కార్యాలయానికి సమయపాలన పాటించకుండా డీఈఈ వస్తున్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ డీఎంఏకు ఫిర్యాదు చేశారు. సీసీ ఫుటేజ్ పరిశీలించాలని ఆయన కోరారు. చైర్మన్ రాఘవేంద్రకు, కమిషనర్ రామ్మోహన్‌కు ఆయన లేఖల కాపీలను అందజేశారు.

కుటుంబ కలహాలతో ఒకరు ఆత్మహత్య

వీరులపాడు: కుటుంబ కలహాల నేపథ్యంలో ఒకరు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం జుజ్జూరుకు చెందిన కోల రాంబాబు (46) అల్లూరు గ్రామలో ఓ రైస్ మిల్లును రెంట్‌కు తీసుకొని జీవనం సాగిస్తున్నాడు. భార్యతో మనస్పర్థలు రావడంతో విడిపోయారు. అతను తల్లితో కలిసి ఉంటున్నాడు. ఒక పక్క కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు తాళలేక మిల్లులో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తల్లి అన్నపూర్ణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై జి.అనిల్ తెలిపారు.

సీపీఐ నేత సంతాప సభ

గంపలగూడెం: సీనియర్ సీపీఐ నాయకుడు సువారపు జగన్మోహన్‌రావు ఎంతో విలువలతో జీవించారని మండల టీడీపీ అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి అన్నారు. సోమవారం ఆయన సంతాప సభ నిర్వహించారు.

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166

మైలవరం : 99854 85777, 99854 09286
నూజివీడు : 99854 02464, నందిగామ : 99854 11620
తిరువూరు : 98498 25565, జగ్గయ్యపేట : 8919466168

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 85777, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234